ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375

Telephone : 1343

చందారేట్లు

	వీలు ద్వారా రు. నయా పై.	పోస్టులో రు. నయా పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మేనేజింగ్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

120276

ప్రాసెస్ బ్లాకులు
అర్టిస్టు, ప్రూఫ్ బ్లాకులు
సకాలంలో చేయబడును
అంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 3 :: సంచిక 234 | విజయవాడ, మార్చి 7, 1963 గురువారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

రాష్ట్రంలో మరి పది జిల్లాలకు ప్యాకేజి పథకం విస్తరణ

అసెంబ్లీలో వ్యవసాయ శాఖ పద్దును ప్రవేశపెడుతూ మంత్రి శ్రీ బలరామరెడ్డి ప్రకటన

భూసార పరిరక్షణ కార్యక్రమానికి ఇతోధిక సహాయానికి కేంద్రం వాగ్దానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 6—

పశ్చిమ గోదావరిజిల్లాలో అమలు జరుగుతున్న ప్యాకేజి పథకం ప్రోత్సాహకరంగా వున్నందువల్ల, దాన్ని కొద్ది సవరణలతో మరి పదిజిల్లాలలో అమలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు నేడు శాసనసభలో వ్యవసాయశాఖ పద్దులను ప్రవేశపెడుతూ మంత్రి శ్రీ బలరామరెడ్డి తెలియజేశారు.

ఇరిగేషన్ సౌకర్యాలుగల 150 బ్లాకులలో ఈ పథకాన్ని వచ్చే మూడు సంవత్సరాలలో అమలు జరపగలమని మంత్రి వెల్లడించారు.

దానితో అదనంగా మూటికి 20 వంతులు ఉత్పత్తి కాగలవని, వ్యవసాయోత్పత్తి వచ్చే మూడు సంవత్సరాలలో తృతీయ ప్రణాళికా లక్ష్యాలను చేరుకొనగలదని ఆయన అన్నారు.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితిలో ఆహారోత్పత్తిని పెంచవలసిన అవసరం వున్నదని ఆయన చెప్పారు.

ఉత్పత్తి పెరగడానికి భూసార పరిరక్షణ అవసరమని. అందువల్ల భూసార పరిరక్షణ పథకాలను ఎక్కువ చేయడానికి సంక్లిష్టతం జరిగిందని మంత్రి వెల్లడించారు.

దానికై రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు కేటాయించి నట్టయితే, మూడవ ప్రణాళికా కాలంలో రెండు కోట్ల రూపాయల మేరకు అదనపు నిధులు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసింది.

దాని ననుసరించి ప్రణాళికలో కేటాయించిన మొత్తం కాకా, 1962-63 లో అయిదు లక్షల రూపాయలు, 1963-64 లో 25 లక్షల రూపాయలు మొత్తం లభిస్తుంది.

తెలంగాణా ప్రాంతంలో ప్రత్యేక నీటి పారుదల కార్యక్రమం అమలు జరుగుతున్నదని, ఈ పథకాన్ననుసరించి కరీంనగర్, ఖమ్మం జిల్లాలలో ప్రాథమిక సర్వే నిర్వహింపబడుతున్నదని. సహకార సంఘాలుగా ఏర్పడే వ్యవసాయదారులకు ఈ ప్రత్యేక పథకాన్ని అనుసరించి కాలువనుంచి నీరు తోడింపడానికై పంపుసెట్ల ఏర్పాటుకు ఋణాలు మంజూరు చేయాలని కూడా తలపెట్టబడిందని మంత్రి వివరించారు.

దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలో కేటాయించినది కాక 1962-63 సంవత్సరానికి 35 లక్షల రూపాయలను 1963-64 సంవత్సరానికి 81 లక్షల రూపాయలను కేంద్రం మంజూరు చేసిందని ఆయన తెలియజేశారు.

ఈ దుర్భిక్ష ప్రాంతాలలో బావుల త్రవ్వకం. పంపుసెట్ల కొనుగోలుకు ఋణాల పంపిణీకి ఆ మొత్తాన్ని వినియోగిస్తారు.

వండ్లు, కూరగాయల ఉత్పత్తి ప్రోత్సహించే పథకం కింద అదనంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో అయిదు వేల ఎకరాలు, పట్టణానికి వంద ఎకరాల చొప్పున

[మిగతా 2 వ పేజీలో]

కెనడాకు అమెరికా అణ్వస్త్రాలు

చర్చలు కొనసాగుతున్నట్టు శ్రీ డీఫెన్ బేకర్ ప్రకటన

విన్నిపెగ్, మార్చి 6—కెనడా ప్రధాని శ్రీ జాన్ డీఫెన్ బేకర్ నిన్న మాట్లాడుతూ యుద్ధం సంభవించి నప్పుడు లేదా తీవ్రమైన అంతర్జాతీయ ఆత్యయిక పరిస్థితి ఏర్పడినప్పుడు కెనడాకు అణ్వస్త్రాలను సరఫరా చేసే విషయాన్ని గురించి అమెరికాతో సంప్రతింపులు తాత్కాలిక పద్ధతిపై కొనసాగుతున్నవని చెప్పాడు.

అయితే, శాంతి కాలంలో కెనడాలో అణ్వస్త్రాలను నిల్వ చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆయన పునరుద్ఘాటించాడు.

ఈ విషయమై అమెరికా విదేశాంగ శాఖ చేసిన ప్రకటన విరుద్ధంగా వున్నప్పటికీ, అసలు ప్రణాళిక అదరణ సాధ్యమైనదికాదని తాను భావించడం లేదని శ్రీ డీఫెన్ బేకర్ చెప్పాడు.

వాతావరణం

మద్రాసు, మార్చి 6—రానున్న 24 గంటలవరకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలో వాతావరణం పొడిగా వుంటుంది.



హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేపాల్ పర్యటన సందర్భంలో నేపాల్ విదేశాంగ మంత్రి డాక్టర్ తులసిగిరి ఖట్మండూ విమానాశ్రయంలో శ్రీ శాస్త్రికి స్వాగత మిస్తున్నప్పటి ఫొటో

"నా నేపాల్ పర్యటన ఉపయుక్తమైనది"

ఖట్మండూలో జరిపిన చర్చలవల్ల పెక్కు అపోహలు తొలగినట్టు హోంమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 6—

తన నేపాల్ పర్యటన ఉపయుక్తమైనదని రాజు మహేంద్ర, ఆయన మంత్రులతో తాను జరిపిన చర్చలు పెక్కు అపోహలను తొలగించినవని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నే డిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఇండియా-నేపాల్‌ల మధ్య ఇంత అవగాహన స్వీకృతంగా వున్న సమస్య లేవీ లేవని తాను చెప్పజాలనని, అయితే రెండు పక్షాలు కూడా సమస్యలపై ఒప్పందం కుదుర్చు కొనడానికి అవగాహన, నిర్మాణాత్మక వైఖరిని ప్రదర్శించే వాతావరణం సృజింప బడిందని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

శ్రీ శాస్త్రి నేపాల్ పర్యటన ముగించుకొన్న అనంతరం నిన్న రాత్రి లక్నోలో వుండి నేడిక్కడకు వచ్చారు.

వ్యర్థ వ్యయం మానండి! విలాసాలకు స్వస్తి చెప్పండి! జాతీయ రక్షణ కృషిని బలపర్చండి!

రాష్ట్రంలో వ్యవసాయ సంస్కరణల అమలు

పంపకానికి 17 వేల ఎకరాల భూమి సిద్ధంగా వున్నట్టు రెవిన్యూ మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 6—

రాష్ట్రంలో భూముల గరిష్ఠ పరిమితి చట్టం అమలు జరిగినదని, ఆ చట్టంవల్ల 17 వేల ఎకరాల భూమి పంపిణీకి సిద్ధంగా వున్నట్టు తాత్కాలిక నివేదికద్వారా తెలియవచ్చిందని నేడు శాసనసభలో రెవిన్యూ పద్దుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడించారు.

రెవిన్యూ పద్దులపై రెండు రోజులపాటు చర్చ జరిగిన తర్వాత దాన్ని శాసనసభ నేడు ఆమోదించింది.

భూమి నిస్తు వసూళ్ళకు 91 లక్షల 93 వేల రూపాయలు పరిపాలన నిమ్మిత్తి తదితర పద్దు క్రింద అయిదు కోట్ల 32 లక్షల 17 వేల రూపాయలు, జమీందారుల నష్టపరిహారానికి ఒక కోటి 66 లక్షల 44 వేల రూపాయలు వ్యయం కాగల పద్దులను శాసనసభ ఆమోదించింది.

రెండు రోజులపాటు జరిగిన ఈ చర్చలో మొత్తం 38 మంది సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న ఎస్టేట్లలోని చెరువులను, చిన్నచిన్న వనరుల మరమ్మతులను పంచాయతీ సమితులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు రెవిన్యూమంత్రి శ్రీరామచంద్రారెడ్డి తెలియజేశారు.

అదనపు భూమి శిస్తు వసూళ్ళలో కొన్ని చిక్కులు వున్నట్టు కరీంనగర్ జిల్లా నుంచి కొన్ని ఫిర్యాదులు వచ్చినవని, వాటిని పరిశీలించడం జరిగిందని. మిగిలిన జిల్లాలలో కూడా అట్టి లోపాలు ఉంటే, వాటిని కూడా సవరించడానికి తగిన ఏర్పాట్లు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

రెవిన్యూ శాఖలో అవినీతి

రెవిన్యూ శాఖలో అవినీతి పెరిగిందని కొంతమంది సభ్యులు చేసిన విమర్శలను గురించి ప్రస్తావిస్తూ, రెవిన్యూ శాఖలో అవినీతి లేదని తాను చెప్పడంలేదని, ఈ అవినీతి సమాజంలోనే వున్నదని, దాని ప్రభావం ప్రభుత్వ శాఖలలో ప్రతిబింబించడం సహజమని మంత్రి చెప్పారు.

ఈ అవినీతిని తొలగించడంలో ప్రజలందరూ సహకరించిన పక్షంలో దాన్ని కాలక్రమేణా తొలగించ గలమని మంత్రి ఉద్ఘాటించారు.

శిస్తు వసూళ్ళ సందర్భంతో రసీదులతో పాటు క్రాస్ పుస్తకాలు ఇవ్వాలన్న ప్రతిపాదన వున్నదని, దాన్ని జిల్లా స్థాయిలో జరిగేట్టు తగు ఏర్పాట్లు చేయవలసిందిగా కలెక్టర్లకు ఆదేశించడం జరిగిందని శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడించారు.

సర్వీసు ఈనాందార్ల చట్టం విస్తరణ

ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో అమలులో వున్న సర్వీసు ఈనాందార్ల చట్టాన్ని తెలంగాణా ప్రాంతానికి కూడా వర్తింపచేయడానికి పరిశీలన తీసుకొనగలమని ఆయన అన్నారు.

సర్వే, సెటిల్‌మెంట్‌లో అవకతవకలు వున్నట్టు ఫిర్యాదులు వస్తున్నవని, వాటి విషయంలో తగు పరిశీలన జరుగుతున్నదని మంత్రి తెలియజేశారు.

జమీందార్లకు నష్టపరిహారం

జమీందారులకు నష్టపరిహారాన్ని రక్షణ బాండ్ల రూపంలో ఇవ్వాలన్న సూచనలను గురించి ప్రస్తావిస్తూ, ఈ రక్షణ బాండ్లను తీసుకొనడానికి అరుగురు జమీందార్లు మాత్రమే అంగీకరించారని మంత్రి తెలియజేశారు. మిగిలిన వారు చిన్న జమీందార్లని, వారిలో కొంత మంది బాగా జరుగుబాటు లేనివారు కూడా కలరని. ఈ సమస్యలను అన్నింటిని పరిశీలించిన తర్వాతనే, ఆ ప్రతిపాదనను ఉపసంహరించుకొనడం జరిగిందని మంత్రి వివరించారు.

బంజర్ల పంపిణీ

బంజరు భూముల పంపిణీ సమస్యను గురించి వివరిస్తూ యుద్ధ రంగం నుంచి తిరిగి వచ్చిన సైనికులకు బంజరు భూములను ఇవ్వాలన్న ప్రతిపాదన కలదని, అయితే తిరిగివచ్చే సైనికుల సంఖ్య ఇప్పుడే తెలియదు కాబట్టి బంజరు భూముల పంపిణీ నిలిపివేయడం జరిగిందని రెవిన్యూమంత్రి చెప్పారు. పేదలకు ఇచ్చిన భూములను తిరిగి తీసుకొనడం జరగలేదని ఆయన అన్నారు.

విశాఖపట్నం జిల్లాలో మొన్న వచ్చిన వరదల వలితంగా వెయ్యి ఎకరాలలో ఇసుకమేట వేసిందని, దాన్ని తీయడానికి బుల్‌డోజర్లను పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి కొంతమంది శాసన సభ్యులు చేసిన సూచనలనుగురించి మాట్లాడుతూ,

[మిగతా 2 వ పేజీలో]

కృష్ణ, గోదావరి నదుల బోర్డులలో భాగస్వామ్యం

స్పెషల్ ఆఫీసర్ గుల్హాతీకి మద్రాసు అభ్యర్థన

మద్రాసు, మార్చి 6—

కృష్ణా, గోదావరి నదులలో అదనపు జలాలు అత్యధికంగా లభించగలవని, ఈ నదులకు సంబంధించిన నదీ జలాల వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఆ వ్యవస్థతో తమకు సంబంధం వుండాలని మద్రాసు ప్రభుత్వం శ్రీ ఎన్. డి. గుల్హాతికి సూచించినదని తెలుస్తున్నది.

నదీ జలాల వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ప్రత్యేకంగా నియమించిన శ్రీ ఎన్ డి. గుల్హాతి నేడిక్కడ మద్రాసు ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపారు.

ఈ సంప్రతింపులలో మద్రాసు ప్రభుత్వ ఇంజనీర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కావేరి నదికి ప్రత్యేకంగా నదీ జలాల వ్యవస్థను రూపొందించవలసినఅగత్యంలేదని, ఆ నదీ జలాలు పూర్తిగా వినియోగించడం దృష్ట్యా ఇది అవసరమని మద్రాసు ప్రభుత్వం శ్రీ గుల్హాతికి తెలియజేసినదని తెలుస్తున్నది.

కావేరి నదీ జలాల విషయంలో మద్రాసు, మైసూరు రాష్ట్రాలు 1924లో ఒక ఒప్పందం చేసుకున్నాయని ఆ ఒప్పందం 1974 లో ముగియగలదని, ఏవైనా వివాదాంశాలు తలెత్తితే వాటిని పరిష్కరించుకొనగలమని వారు గుల్హాతికి చెప్పారట

కృష్ణా, గోదావరి, తదితర నదులలో అదనంగా ఎంతో నీరు లభించగలదని, ఈ పరిస్థితులలో ఈ రెండు నదులకు నదీ జలాల బోర్డునుఏర్పాటుచేయవలసిన అవసరమున్నదని మద్రాసు ప్రభుత్వం శ్రీ గుల్హాతికి సూచించినదని తెలుస్తున్నది.

ఈ రెండు నదుల జలాల బోర్డులను ఏర్పాటుచేసి దానిలో మద్రాసుకు భాగస్వామ్యం యివ్వాలని, ఇది చారిత్రక పరిణామాల దృష్ట్యా అవసరమని కూడా మద్రాసు ప్రభుత్వం శ్రీ గుల్హాతిని అభ్యర్థించినదని తెలుస్తున్నది.

అంతర్రాష్ట్రీయ నదీ జలాల బోర్డులు నిర్వహించే కార్యకలాపాలను పూర్తిగా తెలియజేయాలని మద్రాసు ప్రభుత్వం ఆయనను అభ్యర్థించింది.

లోకంతీరు

"బాగానే వుంది మీ వరస. మనకి పెరడే లేదు, ఈ కూర మొక్క లెక్కడ పెంచుతాం?"

ప్రధాని నెహ్రూ పాట్నా ఆగమనం

విమానాశ్రయంలో ప్రజల అఖండ స్వాగతం

పాట్నా, మార్చి 6—ప్రధాని నెహ్రూ నేటి ఉదయం 11 గంటలకు విమానంలో ఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చారు.

ప్రధాని నెహ్రూ విమానంలోనుంచి ముకుళితహస్తుడైనగానే విమానాశ్రయంలో మందుపెండలో వేచివున్న అయిదు వేల మంది జనసందోహం "పండిట్ నెహ్రూ-జిందాబాద్!" అని దిక్కులు పిక్కటిల్లేటట్టు నినాదాలు చేస్తూ అఖండ స్వాగతంచెప్పింది. బీహార్ గవర్నర్ శ్రీ అనంత శయనం అయ్యంగార్ ప్రధాని పుష్పమాలాలంకృతుని చేశారు.

ఆంధ్ర తీర ప్రాంతాలు

పెట్రోల్ లభించే అవకాశాలు కలవని లోకసభలో మంత్రి శ్రీ మాలవీయ ప్రకటన

కృష్ణా-గోదావరి లోయలో సర్వే జరుగుతున్నట్టు వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6—

ఆంధ్రలో, కొన్ని తీరప్రాంతాలలో మినహా, పెట్రోల్ లభించే సూచనలు లేవని, ఆ ప్రాంతాలకు మాత్రమే పరిమితియై పెట్రోల్ అన్వేషణను కొనసాగించాలని కేంద్ర గనులు, ఇంధనాల శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు లోకసభలో చెప్పారు.

వివిధ ప్రాంతాలలో నూనె లభించే అవకాశాలను గురించి నేడు లోకసభ పలువురు సభ్యులు ప్రశ్నించారు. దీనిపై మంత్రి శ్రీ కె. డి. మాలవీయ మాట్లాడుతూ, మధ్య ప్రదేశ్‌లో కూడ నూనె లభించదని "సిద్ధాంతరీత్యా" తేలినదని, ఆంధ్రలో కూడా నూనె లభించే సూచనలు కానరావడంలేదని. ఐతే కొన్ని తీరప్రాంతాలలో నూనె లభించే అవకాశాలు వున్నాయని, ఆ ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన అన్వేషణ కొనసాగించవచ్చునని తెలిపారు.

గోదావరి - కృష్ణా తీర ప్రాంతాలలో భూగర్భ సర్వే జరుగుతున్నదని కూడా ఆయన చెప్పారు.

ఇతర ప్రాంతాలలో కూడా నూనెకోసం భూగర్భ సర్వే కొనసాగిస్తున్నట్టు ఆయన తెలిపారు.

వివియన్ బోసు కమిషన్ నివేదిక

త్వరలో చర్చ జరపాలని లోకసభలో సభ్యుని అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 6—వివియన్ బోసు కమిషన్ నివేదికపై త్వరలో చర్చ జరగాలని నేడు లోకసభలో కొంతమంది ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు.

ముందుగా ఈ సమస్యను శ్రీమతి రేణు చక్రవర్తి (కమ్యూనిస్టు) లేవనెత్తగా దాన్ని శ్రీ హోమ్ దాజి (కమ్యూనిస్టు), శ్రీ ఎస్. ఎం. బెనర్జీ (ఇండిపెండెంట్) బలపరిచారు.

ఈ సమస్యను రాజ్యసభలోకూడా లేవనెత్తారని, న్యాయశాస్త్ర నిపుణులతో మంత్రివర్గం నియమించిన ఉపసంఘం వివియన్ బోస్ కమిషన్ నివేదికను పరిశీలించిన తర్వాత దానిపై ఉపయోగకరమైన చర్చ జరుగుతుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా సమాధానమిచ్చారు.

మద్రాసు ప్రభుత్వంతో శ్రీ గుల్హాతీ చర్చలు

మద్రాసు, మార్చి 6— దేశంలో రివర్ బోర్డులు ఏర్పాటు చేయడంలో తోడ్పడడానికి స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులైన శ్రీ ఎన్. డి. గుల్హాతీ నిన్న కోయంబత్తూర్ నుంచి ఇక్కడికి వచ్చారు.

కావేరీ రివర్‌బోర్డు ఏర్పాటు విషయమై ఆయన మద్రాసు ప్రభుత్వాధికారులతో చర్చలు జరుపుతారు.

రివర్ బోర్డులు కేవలం సలహా సంఘాలుగా మాత్రమే వని చేయగలవని, నదీ జలాలను పూర్తిగా వినియోగించడంలో రాష్ట్రాలకు అవి తోడ్పడగలవని శ్రీ గుల్హాతీ పత్రికా విలేకరులతో అన్నారు.

"మూడేండ్ల డిగ్రీకోర్సులో మార్పు వుండదు"

లోకసభలో విద్యామంత్రి శ్రీమాలి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 6—

మూడేండ్ల డిగ్రీ కోర్సు విషయంలో తన విధానాన్ని మార్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం తలపెట్టలేదని విద్యా మంత్రి డాక్టర్ శ్రీమాలి నేడు లోకసభలో స్పష్టం చేశారు.

కొత్తగా పెట్టిన మూడేండ్ల డిగ్రీ కోర్సును సవరించాలని కొందరు విద్యావేత్తలు గట్టిగా విజ్ఞప్తి చేయడం దృష్ట్యా, యూనివర్శిటీ డిగ్రీకోర్సు విషయంలో పాతపద్ధతినే తిరిగి ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం భావించిందా? అని శ్రీ ఎ. ఎన్. విద్యాలంకార్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, డాక్టర్ శ్రీ మాలి పై విధంగా ప్రకటించాడు.

నిశితంగా పరిశీలించి తరువాత, వివిధ విద్యా సంస్థల మధ్య చర్చలు జరిగిన తరువాత మూడేండ్ల డిగ్రీ కోర్సును ప్రవేశ పెట్టడం జరిగిందని మంత్రి తెలియజేశారు. ఈ నిర్ణయంలో మార్పు చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు.

అంతకు ముందు శ్రీ సిద్ధేశ్వర్ అడిగిన ఒక ప్రశ్నకు డాక్టర్ శ్రీమాలి సమాధానం చెబుతూ ఇంతవరకు మూడేండ్ల డిగ్రీ కోర్సు నిర్వహణను గురించి అంచనా వేయడం జరుగలేదన్నారు.

అయితే ఇటీవల యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌చే నియమింపబడిన ప్రమాణాల నిర్ణాయిక సంఘం ఈ కోర్సు అమలువల్ల యూనివర్శిటీ విద్యా ప్రమాణాలపై కలిగిన ప్రభావాన్ని గురించి పరిశీలించ వచ్చునని ఆయన వివరించారు.

ఉత్తర ప్రదేశ్‌లోని అగ్రా, అలహాబాద్, బొంబాయి యూనివర్శిటీ ఇంతవరకు ఈ మూడేండ్ల డిగ్రీకోర్సుపై ప్రవేశపెట్టలేదని ఆయన తెలియజేశారు.

ఉత్తర ప్రదేశ్‌లో విద్యావిధానం, ఇతర రాష్ట్రాలనుంచి వేరయినందువల్ల ఆ రాష్ట్రంలోని యూనివర్శిటీలు ఈ కోర్సును ప్రవేశపెట్టలేదని, బొంబాయి యూనివర్శిటీ, తన పాతపద్ధతిని మార్చుకోవడం ఇష్టంలేదని ప్రకటించిందని మంత్రి తెలిపారు.

మూడేండ్ల డిగ్రీకోర్సు ప్రవేశపెట్టడానికై ఉత్తరప్రదేశ్‌లోని యూనివర్శిటీల ఆర్థిక వనరులను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఇష్టపడుతున్నవని ఆయన చెప్పారు.

80 కోట్ల మేరకు అదనపు పన్నులు

బీహార్ ప్రతిపాదనలు

పాట్నా, మార్చి 6—తృతీయ ప్రణాళికా కాలంలో మిగిలివున్న సంవత్సరాలలో 80.45 కోట్ల మేరకు సొమ్మును అదనపు పన్నుల ద్వారా సేకరించడానికి ఉద్దేశించిన ప్రతిపాదనలను బీహార్ మంత్రివర్గం మొన్న ఆమోదించింది.

తృతీయ ప్రణాళికాకాలంలో మొత్తం 15.61 కోట్ల రూపాయలమేరకు సొమ్మును సమకూర్చు కొనడానికి అమలుపరుస్తున్న, లేదా అమలు పరచనున్న, కొత్త పన్నులు కాక అదనపు పన్నులు విధించడానికి ఈ ప్రతిపాదనలను ఉద్దేశించారట.

1963 మార్చి 7 గురువారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ ద్వాదశి
ద్వాదశి : వా॥ 9.22
షష్ఠమి : వా॥ 9 38
వర్జ్యం: రా॥ 11-15నుంచి 12-57వరకు

1963 మార్చి 8 శుక్రవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ త్రయోదశి
త్రయోదశి : వా॥ 10-20
ఆశ్లేష : వా॥ 11-10
వర్జ్యం: రా॥ 12-6 నుంచి 1-50 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

పాక్-చైనా ఒప్పందం

పెకింగ్‌లో ఇటీవల జరిగిన సరిహద్దు ఒడంబడిక ఫలితంగా పాకిస్తాన్ చైనాకు పదమూడు వేల చదరపు మైళ్ళ భూభాగాన్ని ధారాదత్తం చేసినట్టు కనబడుతున్నదని ప్రధాని నెహ్రూ నిన్న లోకసభలో వెల్లడించారు. ఈ భూభాగంలో పదకొండు వేల చదరపు మైళ్ళ మేర సింకియాంగ్ రాష్ట్రంలోని దైనప్పటికి పాకిస్తాన్ మ్యాపుల ప్రకారం అది కాశ్మీర్‌లో భాగమే. అది గాక, వివాదగ్రస్తమైనదని పాకిస్తాన్ చెబుతున్న 3,400 చదరపు మైళ్ళలో 2,050 చదరపు మైళ్ళను పాకిస్తాన్ చైనాకు కట్టబెట్టింది; తాను 1,350 చదరపు మైళ్ళ భాగాన్ని తీసుకున్నది.

కాశ్మీర్‌లో మూడవ వంతు పాకిస్తాన్ అక్రమాక్రమణ క్రింద వున్నది. దాని విషయం ఇంకా తేలకుండానే అందులోని కొంత భాగాన్ని మరొక దేశానికి అప్పగించడం చట్ట రీత్యా చెల్లనేరదు. కాశ్మీర్‌లో కొంత భాగాన్ని చైనా దురాక్రమణ చేయడాన్నేకదా ఇండియా ప్రతిఘటించింది? అదే కాశ్మీర్‌లోని మరి కొంత భాగాన్ని తన అన్యాయాక్రమణ క్రింద ఇంతకాలం వుంచుకొనడమే కాక, దాన్ని మరొక దేశానికి కట్టబెట్టడాన్ని ఇండియా సహించగలదా?

కాశ్మీర్‌లోని ఎంత భూభాగాన్ని పాకిస్తాన్ చైనాకు ధారాదత్తం చేసిందనేది అసలు సమస్య కాదు. పెకింగ్ ఒడంబడిక వెనుకనున్న దురుద్దేశాలే ప్రధానంగా విచారణీయాంశాలు.

ఇండియా, పాకిస్తాన్‌ల వివాదాన్ని చైనా తన స్వార్థానికి వినియోగించుకుంటున్నదని, ఉభయ దేశాల సంబంధాలలో అది జోక్యం చేసుకుంటున్నదని ప్రధాని నెహ్రూ నిన్న చేసిన ప్రకటన అసలు విషయాన్ని బయటపెడుతున్నది. ఇండియాతో తన కేర్పడిన వివాదం దృష్ట్యా, ఇండో-పాక్ సంబంధాలు అభివృద్ధి కావడం, కాశ్మీర్ సమస్య పరిష్కారం కావడం చైనాకు ప్రయోజనకరం కాదు. ఇప్పుడు కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఇండియా చేస్తున్న యత్నాలను భగ్నం చేయడానికే పాకిస్తాన్‌తో అది సరిహద్దు ఒడంబడిక చేసుకున్నది.

అయితే, ఇది ఒక్క చైనాకే పుట్టిన దుర్బుద్ధి కాదు. ఇండో-పాక్ వివాదాన్ని తన స్వార్థానికి చైనా వినియోగించుకుంటున్నట్టే, ఇండియా-చైనాల వివాదాన్ని పాకిస్తాన్ తన స్వార్థానికి వాడుకుంటున్నది. ఇండియాపై ఒత్తిడి తేవడానికి ఇదే సమయమని చైనాతో అది ఒడంబడిక కుదుర్చుకున్నది.

ఈ ఒడంబడిక ప్రభావం త్వరలో ప్రారంభం కానున్న కలకత్తా చర్చలపై వుండకతప్పదు. ఆ చర్చలను కొనసాగించడానికి ఇండియా చేసిన నిర్ణయం సమంజసమైనదే. కాని అవి ఎంతవరకు ఫలప్రదమవుతాయనేది సందేహాస్పదం. ఒకవేళ అవి భగ్నమైతే పాకిస్తాన్‌గాని, ఇతర దేశాలుగాని, అందుకు ఇండియాయే కారణమని విమర్శించడానికి ఆస్కారం లేదు. ఇండియాతో సమాధాన పడడానికి, కాశ్మీర్ సమస్యకు న్యాయ విహితమైన పరిష్కార మార్గం అన్వేషించడానికి పాకిస్తాన్ ఇష్టపడడం లేదని, దాని ప్రధాన లక్ష్యం ఇండియాను చీకాకు పరచడమేనని పెకింగ్‌తో అది కుదుర్చుకున్న ఒడంబడికే స్పష్టం చేస్తున్నది.

కలకత్తా చర్చలు భగ్నం కావడమే సంభవిస్తే, ఇండియా ఏకకాలంలో రెండు దేశాల ప్రచ్ఛన్న యుద్ధాన్ని, పరిస్థితులు విషమిస్తే ప్రత్యక్ష యుద్ధాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది. చైనా తిరిగి తన దురాక్రమణను ప్రారంభిస్తే, పాకిస్తాన్‌తో కలసి సమష్టి రక్షణ సన్నాహాలు జరుపుకొనవచ్చునని మనం ఆశించడం అనవసరం. ఈ పరిస్థితిలో పాకిస్తాన్‌కు సైనిక సహాయం చేస్తున్న అమెరికా, బ్రిటన్‌ల వైఖరి ఎలా వుంటుందో వేచి చూడవలసి వుంది. ఏమైనా, ఇండియా స్వీయరక్షణకు ద్విగుణీకృత కృషి కొనసాగించక తప్పదు.

ఉత్తర సరిహద్దులో చైనీస్ దళాల కేంద్రీకరణ

పరిస్థితిని ఎదుర్కొనడానికి తగు చర్యలు తీసుకొంటున్నట్టు ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6—

నిన్న ఇక్కడ జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ విదేశాంగ వ్యవహారాల శాఖ స్థాయీ సంఘం సమావేశంలో, ఉత్తర సరిహద్దులో చైనీస్ దళాల కేంద్రీకరణ వార్తలను గురించి సభ్యులు ఆందోళన వెలిబుచ్చినపుడు, పరిస్థితిని ఎదుర్కొనడానికి తగు చర్యలు తీసికొంటున్నట్టు ప్రధాని నెహ్రూ హామీ ఇచ్చారు.

సరిహద్దులో పరిణామాలను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని, పరిస్థితిని ఎదుర్కొనడానికై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొంటున్నదని శ్రీ నెహ్రూ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చెప్పినట్టు తెలుస్తున్నది.

జాతీయ రక్షణ విధికి సింహళంనుంచి పంపే విరాళాల మొత్తంపై సింహళ ప్రభుత్వం నిర్బంధాలు విధించిందన్న వార్తపై తగు సమాచారం పంపవలసిందిగా సింహళంలోని భారత హైకమిషనర్‌ను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.

ఈ విషయాన్నికూడా నిన్న ఇక్కడ విదేశాంగ వ్యవహారాలశాఖ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ స్థాయీసంఘం సమావేశంలో ప్రధాని నెహ్రూ వెల్లడించినట్టు తెలుస్తున్నది.

కొందరు సభ్యులు ఈ విషయమై కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను గురించి ప్రధాని నెహ్రూ దృష్టికి తీసికొనివచ్చి, వ్యాఖ్యానించ వలసిందిగా కోరారు.

ప్రస్తుతానికి ప్రభుత్వానికి ఈ విషయమై సమాచారం ఏదీ అందలేదని, దానిపై వివరాలకు సింహళంలోని హైకమిషనర్‌కు వ్రాయడం జరిగిందని శ్రీ నెహ్రూ చెప్పినట్టు తెలుస్తున్నది.

ఒక సభ్యుడు, మలేసియాపై పార్లమెంటులో ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనను గురించి ప్రస్తావిస్తూ, ఇండియా వైఖరి ఈ పథకాన్ని వ్యతిరేకించే ఆ ప్రాంతంలోని దేశాలకు బాధ కలిగిందదా? అని ప్రశ్నించారు.

ప్రధాని నెహ్రూ దీనికి సమాధానం చెబుతూ, తాను పార్లమెంటులో చేసిన ప్రకటనను పునరుద్ఘాటించి, ఆ దేశాల వలస ప్రతిపత్తి అంతమొందడానికి అది తోడ్పడుతుందిగనుక, మలేసియా నిర్మాణం ఆలోచనకు ఇండియా హర్షం ప్రకటించిందని వివరించారు.

ఇండియాకు సత్వం కలిగించడం ద్వారా రష్యా - చైనాల మధ్య విభేదాలను అంతమొందించడం న్యాయ సమ్మతమేనని వాషింగ్టన్ పోస్ట్ విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని నెహ్రూ చెప్పినట్టు భారతీయ పత్రికలలో వచ్చిన వార్తలను గురించి మరొక సభ్యుడు ప్రధాని దృష్టికి తీసికొని రాగా, ఇది పూర్తిగా అబద్ధమని ఆయన బదులు చెప్పారు.

చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందంపై కూడా సభ్యులు ప్రశ్నలు వేశారు. వీటికి సమాధానంగా, తాను పార్లమెంటులో ఇండియా వైఖరిని గురించి చేసిన ప్రకటనను శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించారు.

జపాన్ సాధించిన పురోభివృద్ధి

శ్రీ మురార్జి ప్రశంస

న్యూఢిల్లీ, మార్చి 6—గత 16 సంవత్సరాలలోను జపాన్ అన్ని రంగాలలోను ఎంతో అభివృద్ధి సాధించినదని, ఆ దేశం నుంచి మన నేర్చుకోవలసినది ఎంతైనా వున్నదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి నే డిక్కడ బ్యాంకి ఆఫ్ టోకియో శాఖకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

ఇంత మహత్తరమైన అభివృద్ధిని సాధించడానికి ఆ దేశప్రజలలోని చైతన్యం దేశభక్తి, కష్టించి పని చేయాలనే దృఢ సంకల్పం ముఖ్య కారణాలుగా ఆయన పేర్కొన్నారు.

జపాన్‌తో మనకు స్నేహపూర్వక సత్సంబంధాలు చాలకాలం నుంచి ఉన్నాయని, ఇటీవల ఈ రెండు దేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక రంగాలలో సహకారం మరింతగా పెంపొందినదని శ్రీ మురార్జీ దేశాయ్ వివరించారు.

మన పథకాల నిర్వహణకు జపాన్ అందజేస్తున్న సహాయానికి ఆయన కృతజ్ఞత వెల్లడించారు.

లక్నో ప్రదర్శనలో నెహ్రూ వ్యతిరేక పోస్టర్లు

తొలగించినట్టు అధికార ప్రతినిధి వెల్లడి

లక్నో, మార్చి 6— ఇక్కడ జరుగుతున్న పారిశ్రామిక ప్రదర్శనలో "మాతృదేశ పిలుపు" అనే విభాగంలో ప్రధాని నెహ్రూకు సినో - ఇండియన్ వివాదంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకమైన పోస్టర్లను ఆ ప్రదర్శన విభాగంనుంచి తొలగించారు.

అభ్యంతరకరమైన ఈ పోస్టర్లను తొలగించవలసిందిగా ఎలాంటి నోటీసు జారీ చేయలేదని. అయితే, రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన దృష్ట్యా, అధికారులు ఆ పోస్టర్లను తొలగించవలసి వచ్చిన ప్రదర్శన శాల నిర్వాహకులను అభ్యర్థించారని అధికార ప్రతినిధి ఒకరు నే డిక్కడ చెప్పారు.

సిక్కిం సరిహద్దు రోడ్ల నిర్మాణ సంస్థపై దర్యాప్తు

రాజ్యసభలో శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6— సిక్కింలో సరిహద్దు రోడ్ల నిర్మాణానికి బాధ్యత వహిస్తున్న సంస్థ చైనీయులకు కొంత సామగ్రిని అందజేసినట్టు వచ్చిన నివేదికలపై ప్రభుత్వం విచారణ జరిపిందని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

సరిహద్దులో రోడ్లు నిర్మాణ సంస్థలు గాంగ్‌టక్‌లో ఏ సంస్థనుంచి పేలుడు సామగ్రి కొనుగోలు చేయలేదని ఆదర్యాటించి, ప్రభుత్వానికి నలహాలను యివ్వడానికి ఆమతించడం జరిగినదా, అని అడుగగా లేదని ఆయన చెప్పారు.

నేపాలలో సైనిక చర్యల నిర్వహణపై దర్యాప్తు

విదేశీయులతో చర్చించ లేదని రక్షణ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6—నేపాల్ ప్రాంతంలో సైనిక చర్యల నిర్వహణను గురించి ఇటీవల జరిపిన పరిశీలన విషయంలో విదేశీయులను ఎవరినీ సంప్రతించలేదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

భారతీయ రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (ఆయుధాల వినియోగానికి సంబంధించినది) అధికారులు నేపాలో ఆయుధాల వినియోగాన్ని గురించి ఈ పరిశీలన జరపాలని ఆయన అన్నారు.

విదేశీ క్రతినిధి వర్గాలు నేపాలో పర్యటించి, ప్రభుత్వానికి నలహాలను యివ్వడానికి ఆమతించడం జరిగినదా, అని అడుగగా లేదని ఆయన చెప్పారు.

అమెరికా నుంచి పాకిస్తాన్‌కు సహాయం

చైనాతో ఒప్పందం వల్ల షరతులను విధించబోరని మంత్రి షోయబ్ విశ్వాసం

తమ దేశంపై ఇండియా బడ్జెట్టు దుష్ప్రభావం వుంటుందని విమర్శ

రావల్పిండి, మార్చి 6—

చైనాతో "సరిహద్దు ఒప్పందాన్ని" కుదుర్చుకొన్న కారణంగా పాకిస్తాన్‌కు సహాయం చేయడంలో అమెరికా షరతులను విధించగలదని తాను భావించడం లేదని ఆర్థిక మంత్రి శ్రీ మహమ్మద్ షోయబ్ చెప్పారు.

మొన్నరాత్రి శ్రీ షోయబ్ లాహోర్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అమెరికా అట్టి షరతును తీసికొనవస్తున్నదనడానికి తన కెట్టి ఆధారాలు కనిపించలేదని తెలిపారు.

ఇండియా రక్షణ బడ్జెట్టులో పెరుగుదల దృష్ట్యా తన రక్షణ వ్యయాన్ని పెంచడానికి పాకిస్తాన్ ఉద్యమిస్తుందా అని ప్రశ్నించగా శ్రీ షోయబ్ ఇలా అన్నారు:

"తన పరిణామాలనుబట్టి, సైనిక, ఆర్థికాది కారణాలనుబట్టి మేము అనివార్యం రక్షణ బడ్జెట్టును రూపొందించుకుంటాము.

"ఇండియా బడ్జెట్టు యుద్ధకాలపు బడ్జెట్టు అనడంలో సందేహంలేదు. భారత పరిపాలకులు యుద్ధ ఆర్థిక విధానాన్ని ప్రారంభించారు.

"ఇండియా బడ్జెట్టులో రక్షణకు కేటాయించిన మొత్తం అపరిమితం. ఇండియాలో ప్రభుత్వం తలపెట్టిన అధికపన్నుల భారాన్ని ప్రజలు మోయగలగడం అనుమానాస్పదమే.

"ఇండియా బడ్జెట్టులో కొత్త పన్నులు విధించడానికి అవకాశం కన్పించడంవల్ల కస్టమ్స్ సుంకాలను హెచ్చించవలసినందువల్ల దాని చెడు ప్రభావం పాకిస్తాన్‌పై కూడా వుంటుంది. ఇండియాలో కొనుగోలు వస్తువుల ధరలు పెరుగుతాయి. తక్కువ ధరలకు పాకిస్తాన్‌లో లభించే వస్తువులను ఇండియాకు అక్రమంగా చేరవేయడానికి అవకాశాలు కలుగుతాయి."

ప్యాకేజీ పథకం

[1వ పేజీ తరువాయి]

40 పట్టణాలలోను నాలుగు వేల ఎకరాలలో కూరగాయలు పండించాలని తలపెట్టబడిందని ఆయన చెప్పారు.

అటవీ శాఖ పద్దుల ప్రతిపాదన

శ్రీ బలరామరెడ్డి 1 55. 02, 300 రూపాయలకు అటవీ శాఖ పద్దులను ప్రవేశపెడుతూ, అరు డిపార్ట్ మెంటల్ పథకాలను అమలు జరపడం ద్వారా, అటవీశాఖకు గత సంవత్సరంలో 25 లక్షల రూపాయల ఆదనపు ఆదాయం లభించిందని తెలియజేశారు.

మూడవ ప్రణాళిక కాలంలో, అడవులను సక్రమ, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడానికి తగు కేటాయింపులు చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

ఇప్పటికే రాష్ట్రంలోని అడవులలో మూడు వంతులు భాగం సక్రమ పద్ధతిలో నిర్వహించ బడుతున్నదని ఆయన చెప్పారు. ప్రణాళిక కాలంలో 31 లక్షల 60 వేల రూపాయల ఖర్చుతో అడవులను పెంచాలని తలపెట్ట బడిందని, అడవులలో 190 మైళ్ళ ప్రాంతంలో రోడ్లు వేయడానికి మరి 16 లక్షల 28 వేల రూపాయలు కేటాయించడం జరిగిందని ఆయన వివరించారు.

కాఫీ తోటల పెంపకం

రెండవ ప్రణాళికలో ప్రారంభించిన కాఫీ తోటల పెంపకం పథకాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, మూడవ ప్రణాళికలో కూడా 400 ఎకరాలలో కాఫీ తోటలు పెంచేందుకు 15 లక్షల రూపాయల ఖర్చుతో పథకాన్ని కొనసాగిస్తున్నట్టు తెలియజేశారు.

దుర్భిక్ష ప్రాంతాలకు శాశ్వతసహాయం

దుర్భిక్ష ప్రాంతాలకు 34 లక్షల 25 వేల రూపాయల ఖర్చుతో శాశ్వత సహాయం అందచేసే పథకం పరిశీలనలో కలదని వెల్లడించారు.

మధురైలోని ఒక హోటల్ నుంచి దాదాపు అయిదు వందల రూపాయల విలువగల పాలపొడిని మార్చి అయిదవ తేదీన పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

తేజపూర్ ఆఫీసర్ పి. కె. దాస్ తొలగింపు

రాజ్యాంగాన్ని అనుసరించి జరిగిందని లోకసభలో మంత్రి శ్రీ హజార్నవీస్ జవాబు

న్యూఢిల్లీ, మార్చి 6—

చైనా దురాక్రమణ సందర్భంలో తన పదవిని వదలి వెళ్ళిన తేజ్‌పూర్ డిప్యూటి కమిషనర్ శ్రీ పి. కె, దాస్‌ను ఉద్యోగం నుంచి తొలగించిన విషయంపై నేడు లోకసభలో అనేకమంది సభ్యులు ప్రశ్నించారు.

"శ్రీ దాస్‌ను పదవినుంచి తొలగించడమే సరియైనదని ప్రభుత్వం ఎందుకు భావించింది? ఆయన్ని ఎందువల్ల డిస్మిస్ చేయలేదు?" అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

రాజ్యాంగంలోని 311వ సూత్రం ప్రకారం ఆ ఉద్యోగిపై చర్య తీసుకొనడం జరిగిందని హోం శాఖలో సహాయ మంత్రి శ్రీ హజార్నవీస్ సమాధానమిచ్చారు.

బొమ్డిలా పథనమైనదని ప్రధాని నెహ్రూ రేడియోలో చేసిన ప్రసంగాన్ని విన్న తర్వాత, అంతా ముగిసిందని భావించి తన బాధ్యతలనుంచి తాను తప్పుకొన్నట్టు శ్రీ దాస్ నజాయిషీ ఇచ్చినమాట వాస్తవమేనా అని శ్రీ నాథ్‌పాయి ప్రశ్నించారు.

ఇది ప్రధాని నెహ్రూపై నిందమోపడం కాగలదని శ్రీ డి. సి. శర్మ, మరి కొంత మంది కాంగ్రెసు సభ్యులు పేర్కొన్నారు.

శ్రీ నాథ్‌పాయి చెప్పిన విషయం వాస్తవానికి అతీతంగా వున్నదని శ్రీ హజార్నవీస్ చెప్పారు. శ్రీ దాస్ ఈ విధమైన నజాయిషీ ఇవ్వలేదని కూడా ఆయన చెప్పారు.

1962 నవంబర్ 20 వ తేదీన తన కుటుంబాన్ని అక్కడ నుంచి తరలించే ఏర్పాట్లు చేయడానికి వెళ్లడం జరిగిందని, తన కుటుంబం అక్కడ నుంచి బయలుదేరే ముందు వారితో కలకత్తా వరకు వెళ్ళి తిరిగి రావాలని నిర్ణయించుకొన్నట్టు శ్రీ దాస్ తన నజాయిషీలో వెల్లడించారని శ్రీ హజార్నవీస్ పేర్కొన్నారు.

ఈ విషయం కమిషనర్‌కు తెలియజేయడానికి తగిన వ్యవధి లేదని, గూఢచారి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు మాత్రం తెలియజేశానని కూడా శ్రీ దాస్ పేర్కొనట్టు మంత్రి వివరించారు.

శ్రీ హెచ్. వి. కామత్: బోమ్ డిలా పథకం మైనట్టు సైనికోద్యోగుల ద్వారా విన్న వెంటనే ఒకరి కంటె ఎక్కువ మంది ఉద్యోగులే భయ విహ్వలులై, కొద్ది గంటలలో శత్రువు తేజ్‌పూర్ రాగలదని భావించిన విషయం విచారణలో బయల్పడిన మాట వాస్తవమేనా? తగు చర్య తీసుకొనవలసిందిగా రక్షణ మంత్రిత్వశాఖకు తెలియజేయడం జరిగిందా?

శ్రీ హజార్నవీస్: ప్రస్తుత విషయానికి దానితో సంబంధంలేదు. ఇది మా దృష్టికి వస్తే, దాన్ని అధికారులకు పంపగలము. తమ కర్తవ్యాన్ని విస్మరించిన ఉద్యోగులను సస్పెండ్ చేయడం జరిగిందని శ్రీ భగవత్ ఝా ఆజాద్ ప్రశ్నించగా వారిపై ఆయా శాఖలవారు దర్యాప్తు జరుపుతున్నారని మంత్రి సమాధానమిచ్చారు.

చైనా దాడి సందర్భంలో తమ కర్తవ్యాన్ని అలక్ష్యం చేసిన ఉద్యోగుల సమాచారాన్ని, ప్రభుత్వం సేకరిస్తున్నదని, ఆ జాబితాను త్వరలో సభలో ప్రతిపాదించగలమని శ్రీ హజార్నవీస్ సమాధానమిచ్చారు.

నేపాల్‌లోని టిబెట్ శరణార్థులు

ఇండియా సరిహద్దులలో ప్రవేశానికి యత్నించలేదట

లక్నో, మార్చి 6—నేపాల్ సరిహద్దులలో వున్న టిబెట్ శరణార్థులు ఇండియా సరిహద్దులలోనికి ప్రవేశించడానికి యత్నించారనే వార్తలను ఉత్తర ప్రదేశ్ జైళ్ళ శాఖ ఉపమంత్రి శ్రీ నవల్ కిషోర్ ఉన్నా రాష్ట్రవిధాన సభలో ఖండించారు.

కొందరు ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన కాలింగ్ అటెన్షన్ తీర్మానంపై ఒక ప్రకటనచేస్తూ ఆయన గోరక్‌పూర్, బస్తీ జిల్లాలలో టిబెట్ శరణార్థుల సమస్యగా తయారయ్యారనేది యదార్థం కాదని వివరించారు.

టిబెటన్‌లుగాని, మరే విదేశీయులుగాని ఇండియాలో ప్రవేశించే ప్రశ్న కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆయన అన్నారు.

అయితే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో అప్రమత్తంగా వున్నాయని ఆయన చెప్పారు.

ఖమ్మం జిల్లాలో రోడ్ల నిర్మాణం

పరిషత్తు చైర్మన్ శ్రీ వెంగళరావు వివరణ

లింగాల - డోర్నకల్లు రోడ్డుకు లక్ష కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కొత్తగూడెం మార్చి 6—

1962-63 సంవత్సరంలో ఖమ్మంజిల్లాలో రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 165 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జె. వెంగళరావు చెప్పారు.

పెక్కు రోడ్ల పని అప్పుడే చేపట్టామని, నిర్మాణం సాగుతున్నదని శ్రీ వెంగళరావు ఇటీవల ఖమ్మంలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ చెప్పారు. లింగాల - డోర్నకల్లు రోడ్‌కు లక్ష రూపాయలు కేటాయించినట్టు ఆయన చెప్పారు. ఈ రోడ్ ఖమ్మం-యెల్లెందు రహదారిని ఈ ఏడాదిలో కలుపుతుంది. ఈ రోడ్‌కు 1963-64 సంవత్సరంలో నాలుగు లక్షల రూపాయలతో కంకరవేస్తారని ఆయన చెప్పారు.

1962-63 సంవత్సరానికి పాఠశాల భవనాలకు రెండు లక్షల రూపాయలు మంజూరయిందని, 63-64 సంవత్సరానికి మరో రెండు లక్షల రూపాయలు మంజూరయినదని శ్రీ వెంగళరావు చెప్పారు.

చిన్ననీటి పథకాల అభివృద్ధికి, ప్రయోగాత్మక పథకాలక్రింద, మధిర, అశ్వారావుపేట బ్లాకులకు రెండు లక్షల రూపాయల వంతున మంజూరయినదని ఆయన అన్నారు.

1962-63 సంవత్సరంలో ఖమ్మం జిల్లాలో వ్యవసాయానంతరాలకు 446 బావులు వదినది.

లక్ష నవ్వడి పథకం క్రింద 750 రూపాయల వంతున మంజూరయినదని శ్రీ వెంగళరావు వివరించారు.

జిల్లాలో వలంటీర్ దళాలను పటిష్ఠం చేయడానికి ఇంతవరకు 278మంది దళపతులకు శిక్షణ ఇవ్వబడిందని చెప్పారు రెండవజట్టులో మూడువందలమందికి శిక్షణ ఇస్తారని శ్రీ వెంగళరావు వివరించారు.

శ్రీనగర్ సమీపంలో బస్సు ప్రమాదం

శ్రీనగర్, మార్చి 6—ఇక్కడకు పందమైళ్ళ దూరంలో రాంబన్‌వద్ద శ్రీనగర్‌కువచ్చే ఒక ప్రయాణీకుల బస్సుకు ప్రమాదం సంభవించిన పరితంగా ఒక వ్యక్తి మరణించాడు. మరి అయిదుగురు గాయపడ్డారు. మరి పదిమంది జాడ తెలియడం లేదు.

ఈ బస్సురోడ్డు నుంచిజారి చీనాబ్‌నదిలో

దేహదార్ఢ్యంగల విద్యార్థులకు సైనిక శిక్షణ

జులై నెలనుంచి ప్రారంభం

పాట్నా, మార్చి 6— దేహదార్ఢ్యంగల విద్యార్థులందరికీ సైనిక శిక్షణ యిచ్చే పథకాన్ని దశమంతటా జులై నెలనుంచి ప్రవేశపెడతారని ఎన్. సి. సి. డైరెక్టర్ జనరల్ మేజర్ వీరేంద్ర సింగ్ చెప్పారు.

గతనెలలో బొంబాయిలో జరిగిన విశ్వవిద్యాలయాల వైస్‌చాన్స్‌లర్స్ సమావేశంలో ఈ నిర్ణయం గైకొనబడినట్టు శ్రీ వీరేంద్ర సింగ్ మొన్న ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్స్ సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

శ్రీ వీరేంద్రసింగ్ నిన్న ఇక్కడ రాష్ట్ర మ్యూజియంతో శ్రీ వినోదానంద్ ఝాను కలసుకొని వచ్చే విద్యా సంవత్సరంలో ఎన్. సి. సి. ని విస్తరింపజేసే పథకాన్ని గురించి చర్చించారు.

ఎగుమతుల నిమిత్తం 1 5 లక్షల పౌనుల తేయాకును ఉత్పత్తి చేయడానికి టాటా - టెన్‌లే ప్రయివేట్ కంపెనీకి ఇండియా ప్రభుత్వం అనుమతిచ్చినట్టు బొంబాయివార్త.

భూమి పంపిణీ

(1వ పేజీ తరువాయి)

ఇనుకమేటను తీయడానికి బుల్‌డోజర్లను ఉపయోగిస్తే అవి చెడిపోతాయని, దాని భాగాలు దేశంలో లభ్యంకావని మంత్రి అన్నారు. ఈ విషయమై వ్యవసాయశాఖోద్యోగులతో సంప్రతిస్తున్నామని మంత్రి చెప్పారు.

వరద బాధితులకు ప్రమేణ సహాయం జరుగుతుందని శ్రీ రామతంత్రారెడ్డి చెప్పారు.

దినవాక్యం

విజయవాడ పౌర సమస్యలు అధికారుల కర్తవ్యం

విజయవాడ నగర జనాభా 1961 లెక్కల ప్రకారం 2,33,634 (కేరళ రాజధాని త్రివేంద్రం జనాభా 2,39,417) ఇప్పటికి ఇంకా పెరిగి వుంటుంది. ఇక రోజూ వచ్చేపోయేవారి సంఖ్యతో 3 లక్షలవుతుంది. మన రాజధాని హైదరాబాద్ తర్వాత జనాభాలో, ఆదాయంలో విజయవాడ పెద్దముసిసిపాలిటీ. గొప్ప వాణిజ్యవైజ్ఞానిక కేంద్రం. 14 సినిమా హాలులు క్రిక్కిరిసిపోతున్నవి. టెలిఫోనుల సంఖ్య 2,400 కు దగ్గర పడుతున్నది. పెద్ద రైల్వేజంక్షన్. 8 సిటీబస్సు రూట్లు నడుస్తున్నవి. ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పర్చబడింది. కళాశాలలు పెరిగినవి. విద్యార్థుల సంఖ్య హెచ్చినది. అయినా, ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలు లభించడం లేదు. దీనికి బాధ్యులు ఎవరో తెలియడంలేదు. బాధ్యతగల ప్రభుత్వ శాఖల ముఖ్య ఉద్యోగులు కూడా శ్రద్ధవహిస్తున్నట్టు కన్పరదు.

టెలిఫోన్ డిపార్టుమెంటుకు, డివిజనల్ ఇంజినీరు ఆఫీసుకూడా ఏర్పర్చి టెలిఫోనులు పెట్టుకున్నవారి బాధలు చెప్పలేనంతగా వున్నవి. ఫోనులు రోజూ వందల సంఖ్యలో పనిచేయవు. ఒకసారి పిలిస్తే రింగురాదు. ఒకసారి ఇతరులు పిలిస్తే రింగు వస్తుంది మళ్లీ రింగయిస్తే రాదు. ఎక్స్ఛేంజికి పిలిస్తే నిర్లక్ష్యంగా ఎంగేజ్ అంటారు.

ప్రతివారూ ఈ టెలిఫోన్ బెడద పడుతూనే వున్నారు. టెలిఫోన్ వుండి కూడా నిరుపయోగంగా ఉన్నది పూర్వం ఫోను చెడగానే రిపేరు చేయడం వుండేది ఇప్పుడు ఆ జవాబుదారీ కనబడడం లేదు. పూర్వం నెలకొకసారి వచ్చి ఫోన్ పని చేస్తున్నదా అని పుస్తకంలో దస్కతు చేయించుకుని వెళ్ళేవారు రిమార్కు వ్రాసే పిఱందేది. ఇప్పుడా పద్ధతి పోయినది ఎక్స్ఛేంజిలో శ్రీ ఆపరేటర్లు ఎక్కువ కావడం వల్ల కూడా సక్రమంగా సమాధానం రావడం లేదని తోస్తుంది. ఎంగేజ్ అనడం (ఫోన్ చెడినా) పరిపాటైపోయింది. సబ్‌డివిజనల్ ఆఫీసరు, డివిజనల్ ఆఫీసరు వున్నచోట, 2200 కు పైగా ఫోనులు ఉన్న విజయవాడ వంటి ప్రధాన నగరంలో టెలిఫోన్ డిపార్టుమెంట్ ఇంత అలక్ష్యంగా ఉండడం శోచనీయం. కొన్నిచోట్ల వైరింగు కొన్ని సంవత్సరాల నాడు చేసినది.

ఈ తప్పు ఎక్కడ ఉన్నదో అధికారులు గమనించాల్సివుంది. టెలిఫోన్ డైరెక్టరీ 1961 జూలై తేదీతో యిచ్చి సంవత్సరం వర అయింది. ఈ మధ్యలో 1000 ఫోనులు క్రొత్తగా యిచ్చారు. ఆ నెంబర్లు ఫోన్ ఉన్నవారికి తెలియవు. సప్లిమెంటరీ లిస్టు అయినా 3 నెలల కొకసారి అచ్చువేసి యిస్తే బాగుంటుంది.

ఎలెక్ట్రిసిటి మున్సిపాలిటీ నుంచి ప్రభుత్వం తీసుకున్న తర్వాత కరెంటు ఆగిపోవడం పరిపాటిగా వున్నది. పూర్వం ఫోన్ చేయగానే వచ్చి బాగుచేయడం జరిగేది. ఇప్పుడు జవాబు చెప్పడమే కష్టంగా వున్నది. ఒకసారి గుడబలకు చేయమం. మరొకసారి మరో చోటికి చేయమని జవాబులు.

ముఖ్యంగా పాత బస్తీలో, వ్యాపార కేంద్రంలో సాయంకాలం రబ్బు లెక్కచూచుకనేవేళ ఒకరోజున 3 సార్లు కరెంటు పోవడం జరుగుతున్నది ప్రజలనుంచి ఖచ్చితంగా 14 వ తేదీకి కరంటు బిల్లు వసూలు చేస్తున్న ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు ఉద్యోగులు కరంట్ సరఫరాలో జాగ్రత్త వహించి ప్రజలకు యిబ్బందులు లేకుండా చేయడం అవసరమని సూచిస్తున్నాను.

నీటినుంచి నున్న, రాచువరప్పాడు, పోరంకి, గొల్లపూడి వరకు నీటిబస్సులు పోతున్నవి ఇప్పుడువున్న బస్సులు చాలవని ఇటీవల కొందర

సాహితీరంగం

లాంగ్ ఫెలో - అమెరికన్ కవితా పితామహుడు

ఇంగ్లీషు కవిత్వంతో పరిచయమున్న ప్రతివారికీ లాంగ్‌ఫెలో పేరు తెలిసి నదే. వేనికానందకరమైనవి ఉన్నతాశయా లను కవితలు పద్యాలలోనికి నిండి అమెరికన్ సాహిత్యానికీ, ప్రపంచ సాహిత్యానికీ సేవ చేసిన వాడాయన

తన సమకాలీనులకంటా అత్యంత ప్రేమాస్పదుడైన అమెరికన్ కవి అని ఆయనకు ప్రతితి ఇప్పటికీ ఆయనకు గొప్ప పేరుంది. అమెరికాలో ఆయన పద్యాలను బాలబాలికలచేత చదివించి, కంఠస్థం చేయించి నని పాఠశాలలేదు. ఒక విమర్శకుడు చెప్పినట్టు, "ఈ పద్యాలవల్ల వారు ఉన్నతాశయ పూరితు లవుతున్నారు."

ఆయనలో మానవులను కదిలించగల శక్తి అమోఘంగా ఉంది. "ది బిల్డింగ్ ఆఫ్ ది షిప్" అనే పద్యాన్ని ప్రెసిడెంటు అబ్రహాం లింకన్‌కు చదివి వినిపించినప్పుడు ఆయన పరవశుడై, కళ్ళనీళ్ళు పెట్టాడు.

శ్రీమతి
పి. ఎన్. దాస్

చెంపలు తడిశాయి. కొలది క్షణాల తరువాత ఆయన "ఈ విధంగా మనుషులను కదిలించ గలగడం అమోఘశక్తి" అన్నాడు.

హెన్రీ వాడ్స్‌వర్త్ లాంగ్‌ఫెలో 1807లో మెయిన్‌లో జన్మించాడు. ఆయన తండ్రి మంచి ప్రాపర్టీనున్న లాయరు. రాష్ట్ర శాసన సభా సభ్యుడు. ఆయన మాతామహుడు అమెరికన్ విప్లవంలో గొప్పవీరుడు. ఆయనకు పగటి కలలుకనే స్వభావం తల్లివద్ద నుంచి, కార్యశూరత్వ స్వభావం తండ్రివద్ద నుంచి లభించాయి. కాయకష్టం చేయ నవసరం లేకుండా ఈ రెండు స్వభావాలకు తగినటువంటిది రచయిత కావడం ఒక మార్గం అనిపిస్తుంది.

ఆయన రచించిన ఇంచుమించు అన్ని పద్యాలలోను పగటి కలలుకనే స్వభావం కనిపిస్తుంది. అందుచేత, వాటిలోని కథలు ఎప్పుడో పూర్వకాలం జరిగినవా అన్నట్టు కనిపిస్తాయి. ఇందుకు "ది లెజెండ్ ఆఫ్ హెస్పెరస్" మంచి ఉదాహరణ. ఈ గేయంలోని సంపుటన ఆయనున్న ప్రాంతానికి 60 మైళ్ళలో జరిగింది; అది జరిగిన రెండు దశాబ్దాలలోపల ఆయన ఆ పద్యాలు రచించాడు. అయినప్పటికీ అది మధ్య యుగాల నాటి గేయంలాగ కనిపిస్తుంది.

ఆయన పొట్టిగా ఉండేవాడు. అయినప్పటికీ సొంపుగా ఆకర్షణీయంగా ఉండేవాడు. నెమ్మదస్తుడు, శుద్ధమైన దుస్తులు తొడుక్కొని, అందరితో సరదాగా కలుపుగోలుగా ఉండేవాడు.

జెనీవిక్ (మెయిన్)లో ఉన్న బోడిన్ కాలేజిలో చదివాడు. ఆయన, నథానియల్ హాథార్న్, సహాధ్యాయులు. దానిలో ఆయన చదువుకొంటున్న రోజులలోనే తన కు గొప్ప సాహిత్యవేత్త కావాలని అభిలాషగా ఉన్నట్టు తండ్రికి లేఖ వ్రాశాడు. బోడిన్ కాలేజిలో ఆనాడు కొత్తగా ఆధునిక భాషా శాఖను నెలకొల్పగా, దానికి ప్రధానాచార్యుడు కావాలనే అభిలాష కలిగింది ఆయనకు. అందుచేత, దానికి తగ్గ అర్హతలు సంపాదించుకోడానికి ఆయన్ని యూరప్ పంపించారు. లాంగ్‌ఫెలో మూడున్నర సంవత్సరాలు యూరప్‌లో పర్యటించివచ్చి, అయిదేళ్ళు కాలేజిలో బోధించి, తన పర్యటనానుభవాలను గురించి వ్యాసాల రూపంలో ఒక గ్రంథం రచించాడు. కొన్ని పాఠ్య పుస్తకాలను రచించాడు. అనేక యూరపియన్ భాషా గ్రంథాలను అనువదించాడు.

ఆ తరువాత ఆయన మళ్ళీ రెండవసారి యూరప్ వెళ్ళడం, భార్య మరణించడం, హార్వర్డ్ యూనివర్శిటీలో ఆచార్యుడుగా చేరడం మొదలైనవి జరిగాయి.

లాంగ్‌ఫెలో తన సమకాలీన అమెరికన్ విషయాలను గురించి అట్టే పట్టించుకొనలేదు. ఆయన రెండు సార్లు యూరప్‌లో పర్యటించి వెళ్ళడమే ఇందుకు సాక్ష్యం. ఆయన ఆధునిక యూరపియన్ సాహిత్యంమీద చేసిన ఉపన్యాసాలు చాలా మంది మెచ్చుకొన్నారు; కాని, వాటిలో ఆయన సాహిత్యం మీదకంటె ఎక్కువగా సంస్కృతి మీద మాట్లాడాడు. అమెరికన్లు పూర్తిగా యూరిటన్ సంస్కృతి నుంచి యూరపియన్ సంస్కృతిలోకి మారడానికి హోమ్స్, లోవెల్‌లతో పాటు ఆయన కూడా మార్గం చేశాడు.

ఈ ముగ్గురు కూడా అమోఘ సాహిత్య శిల్పులు. వారి పద్యగద్యాలు ద్రాక్షపాకంలో ఉంటాయి. ముగ్గురూ పండితులు, రచనా స్రష్టలు. శిక్షాయితీపరులు, అందువల్ల, ఇతర విషయాలను గురించి శ్రద్ధవహిస్తూ వచ్చిన అమెరికన్ సమాజం సాహిత్యాన్ని గౌరవించేట్టు చేయగలిగారు. సాంస్కృతిక సంప్రదాయం లేనిదే ఉత్తమ సాహిత్యానికి పోషణ ఉండదు. ఆటువంటి సంప్రదాయానికి రూపకల్పన చేయడంలో ఈ ముగ్గురు దోహదం చేశారు. తమలో సమంగా ఉన్న భావాలను, ఆవేశాలను ప్రజలు మన్నించేట్టు చేసుకోగలిగారు.

తొలి అమెరికన్ కవిత అంటే లాంగ్‌ఫెలోకి ఇష్టం. అందుచేత, ఆయన తన జన్మాలకు పూర్వకాలపు అమెరికన్ కథలను ఇతివృత్తాలుగా తీసుకొన్నాడు. వాటికి వివిధాలంకారాలతో దనప్పటి కలిగించాడు. ప్రథమ అమెరికన్ జాతీయ కవి అనే మాట లలో అక్కరాలా ఉన్న అర్థపుతా ఆయనకు వస్తుంది. ప్రజలు ఆయన్ని ఒకసారి గౌరవించేశామనగడా అని చెప్పి ప్రక్కకు త్రోసివేయక ఇప్పటికీ అనాలగోపాలం ఆయన రచనలు చదివి ఆనందిస్తుంటారు.

అంతర్జాతీయ కవిగా ప్రఖ్యాతి వహించిన ప్రథమ అమెరికన్ వ్యక్తికూడా ఆయనే. లాంగ్‌ఫెలో పద్యాలు అమెరికాను ప్రపంచ సాహిత్యానికి పరిచయం చేశాయి. ఇతర భాషలవారు ఆదరించి గౌరవించిన ప్రథమ అమెరికన్ కవికూడా ఆయనే. ఇతర భాషల లోకి ప్రథమంగా తర్జుమా అయిన పద్యాలు వ్రాసిన ప్రథమ అమెరికన్ కవి కూడా ఆయనే.

ఆయన్ని అదృష్టదేవత దీవిస్తున్న రోజులలో రెండవ వివాహం చేసుకొన్నాడు. మామగారు "కెయిగీ హౌస్" అనే మహాభవనాన్ని ఆయనకు పెండ్లికానుకగా ఇచ్చాడు.

అమెరికన్ సాహిత్యంలోకి నూతన ఇతివృత్తాలను తీసుకురావడం మాత్రమేకాక, గేయ కథలు రచించే పద్ధతిని కూడా ఆయన ప్రవేశపెట్టాడు. లాంగ్‌ఫెలో పాండిత్యం "హైవాతా"లో పరాకాష్ఠ చెందింది. కథలను రసవత్తరంగా చెప్పడంలో ఆయన మిక్కిలి ప్రజ్ఞావంతుడు.

లాంగ్‌ఫెలో ముమ్మూర్తులా సాహిత్య కళాకారుడు. ఆయన పద్యాలు మృదువుగా, కర్ణపేయంగా, ఉల్లాసకరంగా ఉంటాయి. ఆధునిక విమర్శకులు ఆయన రచనలలో మితిమీరిన అతిశయోక్తు లుంటాయని అన్నప్పటికీ మానవ కారుణ్యంగల కవిగా ఆయనను ప్రజలు గౌరవిస్తూనే ఉంటారు. బాలలనేమి, వృద్ధులనేమి ఆయన రచనలు ఆనందపరుస్తూ, ఉన్నతాశయాలు ప్రబోధిస్తుంటాయి.

మహాప్రస్థానం

అస్తమించెను రాజేంద్రు డన్న వార్త
ఉదయ పత్రికలోఁ జూచి యదవదలయి
క్రుంగిపోతిని భారతీ మఁగళాంబ
కెంతటి యమంగళంబు ప్రాప్తించె ననుచు.

తనకై నట్టిఁడు పెద్ద బిడ్డ సుగుణాస్థానంబు పఁడ్రెండు హా
యనముల్ శాంతి సుఖంబులన్ మనిచి తన్నారాధనా మూర్తిగా
ననువొందించిన ముద్దు బిడ్డ యిటుగాన్ కన్నీరు మున్నీరుగా
మనలేకున్నది భారతాంబ, కని సంబాళించరే పుత్రకుల్ !

పుట్టుకచేఁ బ్రభుండు, పలు పోకల విద్దెలచే ప్రభుండు, చే
పట్టిన వృత్తిలో ప్రభువు, పావన మాతృ పదంబు సేవలో
గట్టి ప్రభుండు, రాజ్య పథకంబును గూర్చిన సత్ప్రభుండు ఇ
ట్టట్టనవచ్చునే సురలకైనను నొవ్వని రాట్ప్రభుండహో !

దెబ్బది యెన్మిదేండ్లు పురుడింపులు లేని సమర్థ జీవితం
బబ్బిన పుణ్యశాలి నయమార్గ మెఱింగి యజాత శత్రువై
నిబ్బరమైన ప్రజ్ఞ నధినేతృ విధుల్ నెఱవేర్చి మన్ననల్
ప్రబ్బిన శాంతశీలి మన రాజమహేంద్రు డుపేంద్రు డయ్యెనే ?

స్వస్తి యగుగాక భక్తి ప్రశస్త ఖనికి
శాంతిరస్తు మహానంత కాంతి మణికి
శాశ్వత శివత్వమస్తు సుజ్ఞాన ఘృణికి
భారతీయాత్మ కమృతత్వ భాగ్యమస్తు.

—ప్రొఫెసర్ ఎ. సర్యనారాయణ

విప్లవ కవి దినకర్

జాతీయ భావం, ప్రగతి శీలం-ఈ రెండింటి అపూర్వ సమన్వయం చూడాలనివుంటే అది ఒక్క శ్రీ రామధారీసింహ్ "దినకర్" కావ్యాలలోనే అగుపిస్తుంది. ప్రగతివాదం విదేశీయమని, ప్రగతి కావ్యాలలో ప్రతి పాద్య వస్తువు విదేశీయమని, ప్రగతివాద కవి సహానుభూతి, మమతలకు పాత్రం ఢిల్లీ కాక మాస్కో అని అంటారు "దినకర్" మొది వాడని, గోరంతలు కొండంతలుగా చేసి వర్ణిస్తాడని చెప్పుకోవడం-ఆతని ప్రగతిశీల రచనలు చదివిన తర్వాత సమంజసమేనని అనుకోవడం పరిపాటి. దినకర్ రచనలన్నీ ప్రగతి శీల భావధారతో నిండి వుంటాయి. ఈతని నవీన కావ్యధార విదేశీ భావప్రసాదం కాదని, ఆతని రచనలు చదివితే మనకు తెలుస్తుంది. మన కావ్య

శ్రీ
కేతిరెడ్డి
సింహాచలం నాయుడు

పరంపరలలో ఏదో ఒకదాని వికసిత రూపమని స్పష్టమౌతుంది. దీనికి మరొక కారణం కూడ వుంది. "దినకర్" గారి ప్రగతి కావ్యాలలోని క్రోధ రోషావేశంతు కారణం స్వదేశ విదేశాల సిద్ధాంతాలేమీ కాదు. ముఖ్య కారణం భారత దేశపు దైన్యహైన్య స్థితిమే ఇందుచేత దినకర్‌గారి ప్రగతి భావన పాఠకుల హృదయాలను కదిలిస్తుంది ఇందులో ఒకే రసం వుండదు ఇతని రచన వివిధ రసాలకూడలి. ప్రపంచాన్ని విధ్వంసం చెయ్యడు విధ్వంసాత్మకత, విశ్వమానవ ప్రేమ ఈ రెండింటి సమన్వయ రూపమే ఈతని కవిత

"రేణుకా" "రసవంత" "ద్వంద్వ్‌గీత్" "హుంకార్" "ధూప్ చాంహ్" "సామ్‌ధేనీ" "ఇతిహాస్‌కే ఆంసూ" "రశ్మిరథీ" "సీల్ కుషమ్" "ఢిల్లీ" "బాపు" "సీమ్‌కే వత్తే"-ఇవి ఆయన కవిత సంకలనాలు. ఆయన ప్రసిద్ధ ప్రబంధ కావ్యం - కురుక్షేత్ర. తన విద్యార్థి జీవితంలో "ప్రాణ్ భంగ్" అనే కావ్యాన్ని రచించాడు.

1909 వ సంవత్సరంలో దినకర్ గారు ముంగేర్ జిల్లాలోని 'సిమరియా ఘాట్' అనే గ్రామంలో జన్మించారు.

దినకర్‌గారి కావ్యాలు యీత ప్రభావ కారణంగా వుండడానికి అతని రచనలలో గలస్వర్ణమైన అనుభూతే మూలం. తన హృదయంలోని అంతరంగిక సంఘర్షణను తన కావ్యంలో ప్రతిబింబించారు బాలపంకు. ఇందుచేత కావ్యంలో సాటిలేని ప్రభావం ఉంది.

కవి ఆలోచిస్తున్నాడు—

"జనారణ్యానికి దూర స్వప్నంలో
నేనూ (నా) ప్రపంచాన్ని స్థాపించనా ?"

కాని —

ఉంది ఉంది రెక్కలులేని వకిలా
ప్రపంచ కోలాహలంలో
పడిపోతున్నాను.

భూమిమీద ఏం జరుగుతుందో ఆయన చూస్తున్నాడు. ఒక ప్రక్క జమీందారులు, మరొక ప్రక్క కర్షకులు. ఒకరి దగ్గర ధనం వుంది. జీవితంలేదు. మరొకరి దగ్గర జీవితం వుంది, సంపదలేదు. ఒకరు ధన బలంతో జీవితాన్ని కొనేసి ఇనప్పెట్టెలు నింపుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. మరొకరు జీర్ణాధాగ్నిని శాంతపరచడానికి ధనం కోసం జీవితాన్ని అమ్మేస్తున్నారు —

"కూడూ కునుకూ కుక్కలకు
దొరుకుతున్నాయి
పసికందులు ఆకలితో ఆలమటిస్తున్నారు.
కలిలో —
మాతృమూర్తుల ఎముకల గూడుల
ఒడులలో
కొంకరలైపోయి
అర్థాయుష్కులు గడుపుతున్నారు
సిగ్గుతెరలను
జవ్వనులు అమ్మేసి
వడ్డీలు తీరుస్తున్నారు.
యజమానులు—
పునుగు జవ్వాది పరిమళాలకోసం
విత్తాన్ని నీళ్ళలా విరజిల్లుతున్నారు
మహాపాపుల భవంతుల అహంకారం
అతిథిగా నిన్ను ఆహ్వానిస్తోంది"

అసమానవ్యాపికికూడా హద్దంటూ వుంటుంది.

"జాజ్వల్యమాన విద్యుత్‌కాంతిని చూసి
కొడిగట్టిన దీపం కొనఊపిరి పీలుస్తోంది"
"భవంతుల కోపం పురిగుడిసెలు
ఆహుతి అయిపోతున్నాయి."

నేడు ఏం జరుగుతోంది :

"గుండెలను చీల్చి
హృదయ శోణిత ధారలను
కర్షకులు కానుకలుగా యిస్తున్నారు.
వైభవోత్తుంగ కుడ్యాలు
వాంపైనే లేస్తున్నాయి "

అటువంటప్పుడు ముక్కు మూసుకొని జవం చేసుకొంటూ ఎవరు వుండగలరు ?

"ధన పిలాసాన్ని
దౌర్భాగ్య దరిద్రుడు మోస్తున్నాడు
ఉత్పీడిత ప్రజల్ని చంపి
భూపతి సుఖవంతుడై
మహలులో శయనిస్తున్నాడు
అసహాయ ప్రజలంతా
అణగి సహిస్తున్నారు.
నయౌవనం బ్రద్ధలౌతోంది."

కళా ప్రేమికులు, మత సాధకులు జీవితంలో మునిగిపోవడమనేది పరిత్యజించవలసిన విషయం. ఆటువంటి మతసాధన, కళా సాధన ఆత్మవంతనే కాకుండా విశ్వ మూ అణగారిపోతున్న ఉద్ధాన్తలయెడ విశ్వాస ఘాతకం కూడా.

"ప్రపంచ వీక్షణా
సిద్ధంగా వుండండి !!
ద్రోహుడా ! చోరుడా ! మేలుకో !
వద దశిత కాల సర్పాల పడగలు
ఏ రోజు బుసలు కొడతాయో
ఎవరికి తెలుసు ?"

'కురుక్షేత్ర'లోకి వచ్చి కవి 'మానవతావాది' అయిపోయాడు. నేటి సభ్యతకు 'యుద్ధం' ఉద్రేకాన్ని కల్గించే పదం అయిపోయింది. 'దినకర్'గారి ఉద్దేశ్యంలో సుఖ 'సామ్యం' ఈ భూమిపై స్థాపించనంత వరకు శాంతి స్థాపన స్వప్నం, స్వప్నం మాత్రంగానే వుంటుంది :

"ప్రతి మానవుడు
న్యాయోచిత సుఖం పొందనంతవరకు
ఈ ప్రపంచానికి సుఖశాంతు లెక్కడ ?"

కాని కవి ఆశావాది. మానవుడు తన క్షుద్ర సుఖదుఃఖాలకోసం ప్రాకులాడే కన్నా ప్రపంచ సుఖాల కోసం, విశ్వ కళ్యాణం కోసం పరిశ్రమిస్తే ఈ వసుధ స్వర్గతుల్యం అవుతుందని కవికి విశ్వాసం వుంది. మానవుని ఈ వికాసోన్ముఖ పతనానికి ప్రభావితుడై కవి 'సామ్‌ధేనీ'లో చంద్రుడితో గర్వంగా చెబుతున్నాడు-

"ఓ పూర్ణసోమా !
స్వర్గ సమ్రాట్టువరికి వెళ్ళి
వారు రోజూ ఆకాశంపై
అధిగమిస్తున్నారన్న వార్త
అందచేయి
ఈ ఆశావాదులు
స్వర్గం వైపు దూసుకు వస్తున్నారని
దేవేంద్రుని హెచ్చరించు"

ఈ పంక్తులలో ఎంత ఆశావాదం వుంది. ఎంత ఆత్మ విశ్వాసం! భవిష్యత్తులో యుద్ధం వస్తుందేమోనని దిగ్భ్రాంతు లయేవారికి ఇది తెలియదు.

"రసవంతి" లో దినకర్‌గారు రెండో రూపంలో అగుపిస్తారు. ఇందులో ప్రగతి శంఖారావం లేదు. రసవంతిలో కవిగారి ఆర్ద్రమైన హృదయం కనిపిస్తుంది. ఇందులోని రచనలన్నీ ప్రేమ పూరిత భావుకతతో నిండివున్నాయి.

'మిట్టీకీ ఓర్' "అర్ధనారీశ్వర్" 'రేతీకే ఫూల్' అనే పేర్లతో దినకరి గారి విమర్శనాత్మక వ్యాసాలు వెలువడినాయి. ఈ వ్యాసాలు ఆలోచనాత్మకమైనా కావ్యోచిత భావుకతతో నిండివున్నాయి. అక్కడక్కడ స్వభావోక్తులు అతి నర్మగర్భంగా వుంటాయి.

భారతీయ చరిత్రను, ఉజ్వలసంస్కృతిని "సంస్కృతికే చార్ అధ్యాయ్" అనే గ్రంథంలో సాంగోపాంగంగా చిత్రించారు.

యువకుల హృదయాలలోని విద్రోహమైన శక్తులను రెచ్చగొట్టే ప్రభావం ఆతని కవితకు వుంది. భారతీయ సంస్కృతిని చాటే శిథిల కిరాణాండలను చూసి రోదించారు. పాశ్చాత్య దేశాల వైజ్ఞానిక ప్రగతిని ఆతనెప్పుడు సందేహంతోనే చూస్తుంటారు.

వికసించింది నేటి మానవుని మస్తిష్కం గాని, హృదయం కాదు. ఈర్ష్యాస్పర్థల మాతావితరులవల్ల అప్పుడే రెండు మహాయుద్ధాలు జన్మించాయి. మూడోది కూడా రాగల ప్రమాదం వున్నది. ఈ వాతావరణాన్ని చూసి ఆయన దుఃఖిస్తాడు. కాని హతాశుడు కాలేదు. కరుణ, ప్రేమ, మైత్రి, వీటికి పుట్టినిల్లు మనదేశం విశ్వమానవ ప్రేమమత ఏ గీతాలలో పాడుతున్నారాయన. మానవుల మంగళమయ భవిష్యత్తుపై దినకర్ గారికి పూర్తి నమ్మకం వుంది.

రాష్ట్రపతి ద్వారా 1959 వ సంవత్సరంలో 'పద్మభూషణ్' బిరుదును పొందారు. ఈయన విదేశాలలో పర్యటించారు. 1955 సంవత్సరంలో పోలెండ్‌లో జరిగిన అంతర్జాతీయ కవితా సమ్మేళనానికి భారతదేశ ప్రతినిధి కవిగా ఈయన వెళ్ళినారు. 1957 లో చైనా పర్యటన, 1961 లో సాహిత్యకారుల ప్రతినిధి మండలితో రష్యా పర్యటన చేశారు. ప్రస్తుతం ఢిల్లీలో రాజ్యసభ సభ్యులుగా వున్నారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇటీవల తన నేపాల్ పర్యటన సందర్భంలో రాజు మహేంద్రను కలుసుకొన్నప్పటి చిత్రం. శ్రీమతి శాస్త్రి, నేపాల్ రాణి కూడా ఈ చిత్రంలో కలరు

★★ పుస్తక ప్రపంచం

గ్రంథాల జాబితా

ఆంధ్ర వాఙ్మయ సంగ్రహ సూచిక : (సంపాదకులు : శ్రీ పాతూరి నాగభూషణం, సంగ్రాహకులు : శ్రీ వెలగా వెంకటప్పయ్య. శ్రీ మహీధర జగన్మోహనరావు. ప్రచురణ: ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము, పటమట, విజయవాడ-6) వెల రు. 5/-

ఈ వాఙ్మయ సూచిక ప్రచురణ నిమిత్తం ఇండియా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘానికి రు. 900 మంజూరు చేసి ప్రోత్సహించింది. ఇతరులు కూడా మరికొన్ని విరాళా లిచ్చారు.

ఇది ఆంధ్ర దేశంలో ప్రచురితమైన గ్రంథాల జాబితా. పుస్తకాలు, రచయితలు, దొరకు చోట్లు తెలిసికొనడాని కిటువంటి జాబితాలు ఎంతో ఉపయోగకరం. ఈ జాబితాల నిర్మాణం గ్రంథాలయ శాస్త్రంలో ప్రముఖ భాగంగా ఏర్పడింది. గ్రంథాలు సేకరింపగలిగి నంతవరకు వివిధ వర్గాలుగా విపరింపబడ్డాయి. ఈ నిర్మాణంలో "ప్రపంచప్రసిద్ధమైన డ్యూయీ దశాంశ వర్గీకరణ పద్ధతి"ని అనుసరించి నట్టు సంకలన కర్తలు పేర్కొన్నారు. చాల మంది రచయిత లిందులో చేరలేదు. తెలిసిన కొలది అనుబంధములుగ చేర్చవలెనని వీరి అభిప్రాయము.

హేమ్లెట్

హేమ్లెట్ (ప్రచురణ : సాహిత్య అకాడెమీ, న్యూఢిల్లీ, వెల రు 3/-)

అనువాదకులు: దుర్బా రామమూర్తి.

షేక్స్పియర్ రచించిన హేమ్లెట్ నాటకమునకు యానెస్కోవారి సహాయంతో ఈఆంధ్రానువాదం ప్రకటింపబడింది. ప్రాచ్య పాశ్చాత్య సంస్కృతులను పరస్పరం అర్థం చేసుకొనే ప్రయత్నంలో ఈ ప్రచురణలోక భాగం. ఆంగ్లనాటక కర్తలలో లోక విఖ్యాతి నందినవాడు షేక్స్పియర్. ఆయన్ని మహాకవి కాళిదాసుతో పోలుస్తూ వుంటారు. షేక్స్పియర్ రచించిన నాటకాలలో చాల ప్రఖ్యాతి నార్జించిన నాటకం హేమ్లెట్. ఆ నాటకాన్ని తెలుగువారికి అందజేయాలని చేసిన అనువాదమిది.

ఒక భాషలోని గ్రంథాలను మరొక భాషలోని కనువదించడములో చాల కష్టంవుంది. అది కవిత అయితే మరింత కష్టం. ఒక భాషలోని ఉత్తమ రచనలో అనిర్వాచ్యమైన ఒక సొగసు ఉంటుంది. శబ్దాల అర్థము అందు పొందుపరచిన భావమేకాదు. ఆనువాదంలో శబ్దాల అర్థాన్ని బట్టి అందులోని భావము వ్యక్తమవుతుంది. సొగసు దనంతో కూడిన మెరుగు రావడం కష్టం. కేవలం ఆ మెరుగేగాక మూల భావం చెడిపోకుండా అనువాద భాషలో ఆ భాషకున్న ప్రతిభ ననుసరించి సిద్ధహస్తులు సొగసును కొంతవరకు తీసుకువచ్చును. ఇది మహాకవుల రచనలలో కష్టసాధ్యము. వారి రచనలలోని శబ్దప్రయోగంలో, సమాస సంఘటనలో ఒకవిధమైన సౌందర్యమైనవైచిత్రివుంటుంది. అది ఆ భాషలో రచనలు చేసే మరొక భాషలోకి వచ్చునప్పుడు సరళంగా, ఉదాత్తమైన గ్రాంథిక భాషలో సాగింది, తడువుతూంటే భాషాంతరీకరణ మనిపించుకోకుండానే చాలవరకున్నది. మూలంలోని శబ్దశక్తి, సమాస శక్తి ఇందులో అంతగా ప్రస్ఫుటం కాలేదు. అందువల్ల మూలంలోని కవితా సౌరభం ఇందు దొరకుట కష్టం. పలుకుబడిలో అనువాద భాషలోని సుదీకారపు సొంపు ప్రాధాన్యగాను. పుష్టిగాను సంతరించి ఉంటే ఎక్కువ జీవం వచ్చి ఉండేది. ఈ ప్రయోగ కౌశలం కష్ట సాధ్యం. అయినా ఈ అనువాదం మూలాన్ని విశిష్ట గ్రాంథిక భాషలో ప్రశంసార్హంగా విశదీకరిస్తున్నది.

—కె. రా.

గుండివాడలో గ్రంథావిష్కరణ సభ

గుడివాడ, మార్చి 6 — స్థానిక శ్రీ వెంకటేశ్వర కళామందిరంలో మూడవ తేదిన విద్వాన్ శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావుగారు రచించిన శబ్దోత్పత్తి శతకం నాల్గవభాగం ఆవిష్కరణోత్సవం జరిగింది. శ్రీ కలశపూడి శ్రీశైలం అధ్యక్షత వహించారు.

శ్రీ కోడూరు శ్రీరాములు దైవప్రార్థన చేశారు. అధ్యక్షులు శబ్దోత్పత్తి శతకాన్ని ఆవిష్కరించారు. శ్రీయుతులు జాస్తి వెంకటనరసయ్య, ఎర్రోజు మాధవాచార్యులు, శ్రీరాం వీరబ్రహ్మ కవిగారలు పంపిన సందేశాలను శ్రీ కాకాని వరసింహారావు చదివారు. శ్రీయుతులు కావూరి కామేశ్వరరావు, పిన్నకోట మాధవరావు, సూతులపాటి రాఘవరావు, గుడివాడ వెంకటేశ్వర శర్మ శతకకర్త అయిన శ్రీ కోగంటి దుర్గామల్లి కార్జునరావుగారిని ప్రశంసించారు.

శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు శ్రీ విశ్వేశ్వర గ్రంథమాల తరపున వందన సమర్పణ చేశారు.

హిందూపురం సమితి కాంగ్రెస్ సంఘం ఎన్నికలు

హిందూపురం, మార్చి 6—ఇటీవల ఇక్కడ శ్రీలేపాక్షి వెంకటనారణప్ప అధ్యక్షతన హిందూపురం సమితి కాంగ్రెస్ సంఘ ఎన్నికలు జరిగినవి. ఈ క్రిందివారు ఎన్నికైనారు:శ్రీయుతులు ఎల్. వెంకటనారణప్ప (అధ్యక్షుడు) ఎ. వై. సజ్జప్ప, శాసనకోట నారాయణరెడ్డి (కార్యదర్శులు).

సమర్థులికే పట్టుబడడం కష్టమైతే ఇతర భాషలో మాట వేరేచెప్పాలా !

ఇంక భావాల విషయంలో కూడా వ్యక్తీకరించే పరిభాషలో ఒక దేశానికొక సంప్రదాయం వుంటుంది. అది అన్ని విధాల విదేశీయమైన మరొక భాషలోనికి రావడం మరింత కష్టం. ఉదాహరణకు సంస్కృతం నుంచి తెలుగు చేయడంలోగాని. భారత భాషలలో మరొక ప్రాంతీయ భాషనుంచి తెలుగు చేయడంలో కాని ఒక సౌలభ్యం వుంది. భావనలో, కొంత పదప్రయోగంలో, అన్నింటికి ఒక సామ్యం ఉంటుంది.

కాని ఆంగ్లభాష నుంచి అనువదించవలెనంటే ఎంతో విదేశీయంగా ఉంటుంది.

ప్రకృతాంధ్రాను వాదం సరళంగా, ఉదాత్తమైన గ్రాంథిక భాషలో సాగింది, తడువుతూంటే భాషాంతరీకరణ మనిపించుకోకుండానే చాలవరకున్నది. మూలంలోని శబ్దశక్తి, సమాస శక్తి ఇందులో అంతగా ప్రస్ఫుటం కాలేదు. అందువల్ల మూలంలోని కవితా సౌరభం ఇందు దొరకుట కష్టం. పలుకుబడిలో అనువాద భాషలోని సుదీకారపు సొంపు ప్రాధాన్యగాను. పుష్టిగాను సంతరించి ఉంటే ఎక్కువ జీవం వచ్చి ఉండేది. ఈ ప్రయోగ కౌశలం కష్ట సాధ్యం. అయినా ఈ అనువాదం మూలాన్ని విశిష్ట గ్రాంథిక భాషలో ప్రశంసార్హంగా విశదీకరిస్తున్నది.

—కె. రా.

ఇకనైనా !

మరలి పొమ్ము ఇకనైనా
మాయలమారీ, చైనా !

పంచదారవంటి చెలిమి
పంచశీల పండించగ
వంచన తలపెట్టి, పటా
పంచలు గావించినట్టి
మిత్రద్రోహీ ! ఇంతటి
శత్రుత్వము దాచినావ ?
సామ్యవాద సుమవనాన !
సామ్రాజ్యపు విషసర్పమ
సభ్యలోకమును నీవిక
మభ్యపెట్ట నేరవులే
చేయి చేయి కలుపుతునే
భాయి భాయి అంటూనే
వెన్నుపోటు వేసిన నిను
మన్నించదు మా దేశం.

మేలొక్కన్నదీనాడు
నాడు భారత జాతి
కాలరుద్రుని ఫాల
నేత్రాగ్ని జ్వాలగా
ప్రళయ సాగర గర్భ
బడబాగ్నికీలగా
నభోంతరాళముప్రతిధ్వనించగ
ప్రభంజనార్భటి విజృంభించగ
అజాతశత్రువు అలిగిన వేళల
నాల్గు పయోధులు పరవడి
త్రొక్కగ

మేలుకొన్నదిక విక్రమ
సింహం
చీలిపోయినవి చీకటి తెరలిక.

లేదు భేదం లేదు వాదం
హృదయముల ఏకైక నాదం
నరనరమ్ముల ఒకే ప్రాణం
తరతరమ్ముల విజయగానం !
ఇక సాగవు నీ ఆటలు
తికమకలౌ నీ మాటలు
మేల్కొన్నది ధర్మబలం
మీద దుమికి చీల్చగలదు
ఇంటిదారి పట్టకుంటె
వెంట తరిమి కొట్టగలదు !

పచ్చని మా ప్రగతిని కని
చిచ్చు రగిలెనా గుండెల ?
చిరస్నేహ పయస్సులో
ఘోర విషం నీ ద్రోహం !
ఎరుగవేమొ మా వీరుల
నిర్వక్ర పరాక్రమం
తిరుగుదారి దొరక దింక
త్వర త్వరగా తరలిపో !

శాంతి కపోతాలేయని
భ్రాంతిలోన మునిగిపోకు
వాములు తిను విష జాతీ !
ప్రతి పౌరుడు సుపర్ణుడే !
మరలి పొమ్ము ఇకనైనా
మాయలమారీ, చైనా !

—శ్రీ అమరేంద్ర

రేపల్లెలో "కళాపరిషత్"

సారస్వతాభిమానులచే కొత్త సంఘం ఏర్పాటు

రేపల్లె, మార్చి 6—రేపల్లెలో ఇటీవల శ్రీ కాండూరి సీతారామయ్యగారి అధ్యక్షతన సారస్వతాభిమానులు "కళా పరిషత్" అను సంఘాన్ని స్థాపించారు.

ఈ సంఘం ఆవశ్యకతను గురించి శ్రీయుతులు కవిరావు, మిత్రాగారలు ఉపన్యసించారు. ఆతరణ, ఆశయాలను గురించి శ్రీయుతులు దాసరి పరిపూర్ణయ్య, కాండూరు సీతారామయ్యగారలు వివరించారు. ఇతర మిత్రులు కొన్ని సూచనలు చేశారు. ప్రతి వారం సారస్వత గోష్ఠి జరపడానికి నిర్ణయించారు

ఈ దిగువ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు కవిరావు (అధ్యక్షులు) డాక్టరు మిత్రా (ఉపాధ్యక్షులు), టి. బ్రహ్మానందశాస్త్రి (కార్యదర్శి). ఎ. ఆంజనేయులు, పి. ఉదయ భాస్కరరావు (సభ్యులు.)

త్వరలో శ్రీ వివేకానంద శత జయంత్యుత్సవాలు జరపడానికి, అందు విద్యార్థులకు పక్షపాత్వ పోటీలు జరపడానికి నిర్ణయించారు.

తెనాలిలో మజ్దూర్ సంఘం మహాసభలు

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, మార్చి 6—పారిశ్రామిక సంస్థలలో, వాటి స్థానంలో పారిశ్రామిక వివాదాలను పరిష్కరించే యంత్రాంగాన్ని నెలకొల్పాలని అఖిల భారత మజ్దూర్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దత్తోపంత్. బి. తెంగడీ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. శ్రీ తెంగడీ మొన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ భారతీయ మజ్దూర్ సంఘం మహాసభలకు ప్రారంభోత్సవంచేస్తూ పైవిధంగా అన్నారు. అత్యయిక పరిస్థితిలో పారిశ్రామిక శాంతి నెలకొల్పడానికి భారతీయ మజ్దూర్ సంఘం సర్వవిధాలా కృషి చేస్తుందని ఆయన అన్నారు.

మహాసభలకు శ్రీ లక్కరాజు రామనాథరావు అధ్యక్షత వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సమావేశాలకు ప్రతినిధులు హాజరయ్యారు.

ఆహ్వ

ఇండియా - నేపాల్ స్నేహ సంబంధాలు

విడదీయరానివని సంయుక్త ప్రకటనలో శ్రీ తులసిగిరి, శ్రీ లాల్ బహదూర్‌ల వివరణ

ఖట్మండూ, మార్చి 5—

ఇండియా, నేపాల్‌ల మధ్యగల గాఢమైన మైత్రిని పురస్కరించుకుని, స్వల్ప విభేదాలను సహితం అరమరికలులేని చర్చలద్వారా పరిష్కరించుకొనవచ్చునని, హోం మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి, నేపాల్ మంత్రి మండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ తులసిగిరి నేడొక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

ఇండియా హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేపాల్ రాజు మహేంద్ర తదితర ప్రభుత్వ నాయకులతో జరిపిన చర్చలలో ఈ ప్రాంతంలోని పరిస్థితుల దృష్ట్యా ఉభయ దేశాలకు సంబంధించిన సమస్యలు, ప్రపంచ పరిస్థితి ప్రస్తావించబడినవని ఆ ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి గత నాలుగు రోజులుగా ఇక్కడ వున్నారు. ఆయన నేపాల్ సందర్శన ముగిసిన సందర్భంలో ఈ ప్రకటన వెలువడింది.

ఉభయ దేశాల మధ్య భౌగోళికంగాను, సాంస్కృతిక, సంప్రదాయానుగుణంగాను కల విడివడరాని సంబంధాలను ఉభయదేశాల నాయకులు గుర్తించారని సంయుక్త ప్రకటనలో వివరించారు.

ఉభయుల సంక్షేమం నిమిత్తం, రెండు దేశాల వారికి ప్రధానమైన ప్రయోజనాలు కలవని ఉభయ ప్రభుత్వాల సమష్టి లక్ష్యాలను సాధించుకొనడానికి అమరికలేని చర్చల విధానాన్నే కొనసాగించాలని ఇద్దరు నాయకులు అంగీకరించారు.

నేపాల్‌లో కొన్ని ప్రాజెక్టులనిర్మాణంతో ఇండియాకు సంబంధంవున్నదని వాటిని సాధ్యమైనంత త్వరలో పూర్తిచేయాలని భారత ప్రభుత్వం త్వరపడుతున్నదని శ్రీ లాల్ బహదూర్ చెప్పారు. ఈ ప్రాజెక్టులను త్వరగా నిర్మించడంలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలని ఉభయులు భావించారు.

ఇండియా, నేపాల్‌లు సర్వసత్తాక ప్రతిపత్తిగల దేశాలని, అనేక విధాలయిన సంబంధాలు గల పొరుగుదేశంతో (నేపాల్) గాఢమైన మైత్రిని నెరపాలనే ఇండియా ప్రబలంగా కోరుతున్నదని శ్రీ శాస్త్రి చెప్పారు.

శ్రీ శాస్త్రి పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, రాజమహేంద్ర, తదితర నాయకులతో తానుజరిపినచర్చలసందర్భంలో ఉభయ దేశాల మధ్య ప్రగాఢ మైత్రి పెంపొందాలని వారు కోరుతున్నట్టు తాను గ్రహించానన్నారు.

ఎనిమిది అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో నేపాల్‌తో ఇండియా సహకరిస్తున్న విషయాన్ని శ్రీ శాస్త్రి ప్రస్తావిస్తూ ఈ ప్రాజెక్టుల నిర్మాణం సాధ్యమయి వంత త్వరగా పూర్తికావాలని తాము కోరుతున్నామని, ఈ విషయాన్ని రాజమహేంద్రతో జరిపిన చర్చల సందర్భంలో తాను వెల్లడించానని చెప్పారు.

తొమ్మిది కోట్ల రూపాయల ఖర్చుకాగలదని అంతనా వేసిన త్రిభువన్ హైడల్ ప్రాజెక్టు వంటి కొన్ని ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రాథమికమైన ఇబ్బందులు ఎదురైనవని, ఎక్కడైనా అటువంటి ప్రాజెక్టుల నిర్మాణంవిషయంలో పెక్కుచిక్కులను ఎదుర్కొనవలసి వుంటుందని ఆయన అన్నారు.

నేపాల్‌కు ఇండియా సహాయంపై ఒక ప్రశ్నకు శ్రీ శాస్త్రి సమాధానం చెబుతూ, దానిని తాను సహాయమని పేరుపెట్టి పిలవనని పురోభివృద్ధి అత్యవసరమైన సోదరదేశం అభివృద్ధికి సహకారంగా భావిస్తానని వివరించారు.

ఇండియా సహకారం వున్న నేపాల్‌లోని ప్రాజెక్టుల విషయమై మంత్రిత్వ స్థాయిలో సమన్వయ సాధన సంఘాన్ని ఏర్పాటు చేయాలని తలపెట్టినట్టు శ్రీ శాస్త్రి తెలియజేశారు. ఈ విషయం పరిశీలనలో వున్నదని ఆయన చెప్పారు.

నేపాల్‌తో అత్యంత మైత్రీ సంబంధాలు నెలకొల్పుకోవాలని ఇండియా కోరుతున్నదని ఆయన పలికారు.

ఉభయ దేశాలమధ్య సంబంధాలను సత్వరంగా అభివృద్ధి చేసుకొనే విషయంలో, సాంప్రదాయంగావున్న సంబంధాలనేకాక, ప్రపంచ పరిస్థితులలో మార్పులనుకూడా పరిశీలించాలని ఒక నేపాల్ విలేకరి చెప్పిన ధానితో శ్రీ శాస్త్రి అంగీకరించారు.

ఉభయ దేశాల మధ్య అవగాహనను పెంపొందింపచేయడంలో పత్రికల పాత్ర గురుతరమైనదని ఆయన చెప్పారు.

తాను ఇక్కడ జరిపిన చర్చలవల్ల, చైనావైపు నేపాల్ మొగ్గుకున్నట్టు తనకేదయినా అభిప్రాయం ఏర్పడిందా అని ప్రశ్నించగా అది నేపాల్ స్వంత వ్యవహారమని శ్రీ శాస్త్రి బదులు చెప్పారు.

రాజమహేంద్ర ఇండియా సందర్శనాపకాశాలను గురించి ప్రశ్నించగా, ఇండియా ఎప్పుడూ ఆహ్వానిస్తుందని ఆయన అన్నారు.

శ్రీ లాల్ బహదూర్ ఢిల్లీ పయనం

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తన నాలుగు రోజుల పర్యటనను ముగించుకొని నేటి సాయంత్రం ప్రత్యేక విమానంలో ఇక్కడ నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

సహకారోద్యమానికి విఘాతం కల్గిస్తున్న మంత్రులు

రాష్ట్రాలలో ముగ్గురు వున్నట్టు శ్రీ దే ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6 — రాష్ట్రాలలో సహకారోద్యమానికి విఘాతం కలిగించుతున్న మంత్రులు ముగ్గురు వున్నారని శాసనాలు అందిన సమాచారం వల్ల తెలియవచ్చినట్టు కేంద్ర సహకార శాఖామంత్రి శ్రీ యస్. కె. దే నిన్న లోకసభలో చెప్పారు.

ఆ ముగ్గురి పేర్లను వెల్లడించ వలసిందిగా శ్రీ మహావీర్‌త్యాగి కోరగా, శ్రీ దే నిరాకరించారు.

మంత్రులే కాకుండా, అధికారులు కూడా సహకార రంగంలోని ముఖ్యస్థానాలను పొందకుండా ప్రయత్నాలు నిరంతరం జరుగుతున్నవని, ఈ విషయంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కూడా సంప్రతించామని ఆయన వివరించారు

ఉత్తరప్రదేశ్‌లో పరిశ్రమలకు చెందిన సమస్యలను పరిష్కరించడానికి ఉన్నత స్థాయిలో ఒక సమన్వయ సంఘాన్ని స్థాపించనున్నట్టుముఖ్యమంత్రి ప్రకటించారు.

మధ్యవర్తిత్వానికి చైనా-భారత వివాదం నివేదన

చైనా సమ్మతించబోదట

పెకింగ్, మార్చి 5—ఇండియాలో సరిహద్దు వివాదం పరిష్కారానికి చైనా ఎలాంటి అంతర్జాతీయ మధ్యవర్తిత్వానికి ఆమోదించబోదని "పీపుల్స్ డెయిలీ" పత్రిక నేడు వ్రాసింది.

ఈ పత్రిక నేడొక సంపాదకీయం వ్రాస్తూ కొలంబో ప్రతిపాదనలను, వివరణలను ఎలాంటి మినహాయింపులు లేకుండా ఆమోదించడానికి కూడా చైనా సిద్ధంగా లేదని తెలిపింది.

అంతర్జాతీయ మధ్యవర్తిత్వానికి చైనా అంగీకరించబోదన్న ఈ పత్రిక సూచనను బట్టి హేగ్ కోర్టుకు ఈ సమస్యను నివేదించాలన్న ప్రధాని నెహ్రూ సూచనను ఇక్రోసిపుచ్చినట్టేనని యిక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

కొలంబో ప్రతిపాదనలు చైనా ఆమోదిస్తేగాని ముఖాముఖి చర్చలకు అవకాశం రాదని ఇండియా చెప్పడం చర్చలకు ముందు షరతులు విధించడమేనని, వీటికి సమ్మతించడం సాధ్యం కాదని ఈ పత్రిక పేర్కొన్నది.

ప్రధాని నెహ్రూకు చౌ ఎన్-లై కొత్తలేఖ

పెకింగ్, మార్చి 5 — సరిహద్దు వివాదంపై చైనా ప్రధాని చౌఎన్-లై నేడు కొత్తగా ప్రధాని నెహ్రూ కొక లేఖ పంపినట్టు విశ్వసనీయవర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈ లేఖ ఢిల్లీ పంపించే నిమిత్తం ఇండియా దౌత్య కార్యాలయాధికారి డాక్టర్ పి. కె. బెనర్జీకి అందజేయబడినట్టు ఈవర్గాలవారన్నారు.

ఈ లేఖ గత వారంలో చైనా అధికారులు చేసిన ప్రకటనలోను, నేటి పీపుల్స్ డెయిలీ పత్రికలోను వెల్లడైన అభిప్రాయాల పద్ధతిలోనే వున్నట్టు తమకు తెలుస్తున్నదని కూడా వారన్నారు.

కౌలు పద్ధతిపై ఆయుధాల సరఫరా

బ్రిటన్ అంగీకరించినట్టు రాజ్యసభలో రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5—

ఇండియాకు ఆయుధాలను, ఇతర పరికరాలను కౌలుకు యివ్వడానికి బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించినదని రక్షణ మంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

అమెరికా చేసే సరఫరాల విషయంలో ఆ దేశంతో చర్చలు జరుగుతున్నవని కూడా మంత్రి తెలిపారు.

మరొక ప్రశ్నకు రక్షణ మంత్రి సమాధానమిస్తూ హెలికాప్టర్‌లు నడపడంలో శిక్షణ పొందే నిమిత్తం భారతీయ వైమానిక దళానికి చెందిన కొందరు పైలట్లను బ్రిటన్‌కు పంపినట్టుతెలిపారు. అయితే వారినంఖ్యను గాని శిక్షణకాలాన్ని గాని వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

పాకిస్తాన్‌లో వోటింగ్ విధానం

మార్పుచేయాలని సూచించినట్టు శ్రీ అక్తార్ హుస్సేన్ ప్రకటన

రావల్పిండి, మార్చి 6—పాకిస్తాన్ జాతీయ, రాష్ట్ర అసెంబ్లీలకు, ప్రెసిడెంట్ పదవి ఎన్నికలకు వోటింగ్ విధానంలో మార్పుచేయాలని సూచిస్తూ దానికై ఏర్పాటయిన సంఘం నివేదిక సమర్పించింది.

ఈ సంఘం నివేదికను, అధ్యక్షుడు శ్రీ అక్తర్ హుస్సేన్ మొన్న ఇక్కడ ప్రెసిడెంట్ ఆయూబ్‌ఖాన్‌కు అందజేశారు.

శ్రీ హుస్సేన్ అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ సంఘం చేసిన సిఫార్సులు దాదాపు ఏకగ్రీవంగా జరిగినవేనని చెప్పారు.

తాను సూచించిన మార్పును గురించి ప్రజలకు వివరించే విషయమై నిర్ణయించవలసినది ప్రభుత్వమేనని. ఇప్పుడు ఈ నివేదిక అంశాలను తాను వెల్లడించబోనని ఆయన చెప్పారు.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, మార్చి 5

ఓపెనింగ్	...	34.85
క్లోజింగ్	...	34.85

మొజాంబిక్ భారతీయులపై పోర్చుగల్ ఉత్తర్వు

అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధమని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6 — మొజాంబిక్ నుంచి వెళ్ళిపోవలసిందిగా భారతీయులను పోర్చుగీసు ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు అంతర్జాతీయ చట్టాన్ని వ్యతిరేకించడం మాత్రమేగాక అరబ్‌రిపబ్లిక్ ప్రభుత్వం ద్వారా అని మనకు ఇచ్చిన హామీకి విరుద్ధమని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో శ్రీ విరేన్ మోష్ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

మొజాంబిక్ విడిచి వెళ్ళవలసిందిగా 2,400 మంది భారతీయులకు, వారి కుటుంబాలకు పోర్చుగీసు ప్రభుత్వం అల్ప వ్యవధి నోటీసులు జారీ చేసిందని శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు.

దాదాపు 1,500 మంది భారతీయులు ఇండియా చేరుకొన్నారని. మిగిలిన వారిలో ఎక్కువ మంది వచ్చే నెలలో ఇండియా చేరగలరని అనుకొంటున్నారు.

బెరుబారి ప్రజలకు పునరావాస సౌకర్యాలు

అవసరమైన చర్యలు తీసికొనగలమని రాజ్యసభలో ప్రధాని నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, మార్చి 5—

బెరుబారిలో కొంత భాగం పాకిస్తాన్‌లో విలీనమైన పక్షంలో, తత్ఫలితంగా నిరాశ్రయులైన వారికి తగు సౌకర్యాలను ప్రభుత్వం వెంటనే కలుగజేయగలదని ప్రధాని నెహ్రూ హామీ ఇచ్చారు.

నేటి రాజ్యసభ సమావేశంలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నకు సమాధాన మిస్తూ శ్రీ నెహ్రూ పై విధంగా చెప్పారు.

బెరుబారి బదిలీ అమలు జరిపే సమయంలో అక్కడివారు భారత పాకిస్తాన్‌లలోకి నివాసం నిమిత్తం ప్రవేశించే ముందు వారికి స్థిరతరాస్తులపైగల హక్కుల విషయంలో పాక్ ప్రభుత్వంతో ఒప్పందానికి రావడం సముచితమని శ్రీ ఎ.బి. వాజ్‌పాయ్ చేసిన సూచనతో తాను ఏకీభవిస్తున్నానన్నారు.

శ్రీ సీతారామ్ జైపురియా ప్రశ్నకు విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ సమాధానమిస్తూ బెరుబారి ప్రాంతంలో గత నవంబరు ఒకటవ తేదీ నుంచి సరిహద్దుల గుర్తింపుల కార్యక్రమం కొనసాగుతున్నదని. అయితే ఈ కార్యక్రమం ఎంతకాలానికి ముగియగలదో చెప్పడం కష్టమని అన్నారు.

బెరుబారి బదిలీకానున్న దృష్ట్యా అక్కడి ప్రజలు తరలిపోతున్నారా? అని శ్రీ విరేన్ మోష్ ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ : గణనీయమైన సంఖ్యలో అక్కడి వారు తమ గృహాలను విడిచి వెడుతున్నట్టు నాకు తెలియదు.

వారు అక్కడే వున్నారని భావిస్తున్నాము ఎవరో కొంత మంది ప్రత్యేక వ్యక్తులు తరలిరావడాన్ని గురించి నేను చెప్పవలసిన.

బెరుబారి మంచి ఇండియాకు రావడానికి విశ్వసించినవారి ఆస్తులను బదిలీ చేయడానికి పాక్ ప్రభుత్వం సమ్మతించినదా అని శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నించారు.

ఈ సమస్య ఇంకా రాలేదని శ్రీ నెహ్రూ సమాధానం చెప్పారు.

కొండ చరియ విరిగి ఆరుగురి మృతి

మైసూరు రాష్ట్రంలో దుస్సంఘటన

బెంగుళూరు, మార్చి 5 — శాస్త్రి హైడ్రో - ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ప్రాంతంలో నిన్న కొండచరియ విరిగినదని ఆరుగురు మృతి చెందారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడీ విషయాన్ని విలేకరులకు తెలియజేస్తూ ఆ ప్రమాదం సంభవించిన సమయంలో కార్మికులు పెన్ - స్టాక్ పైపులను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.

శాస్త్రిహైడ్రో - ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ప్రాంతంలో పని 24 గంటలు జరుగుతున్నదని ఆయన చెప్పారు.

చరాస్తి బదిలీ సమస్య

ఇండో - పాకిస్తాన్ ప్రతినిధివర్గం చర్చ

కరాచి, మార్చి 6—చరాస్తి బదిలీ సమస్యను పరిశీలిస్తున్న ఇండో - పాకిస్తాన్ సంఘం మొన్న ఇక్కడ సమావేశమయినది.

ఈ సమావేశానికి ఇండియా ఏడుగురు సభ్యులుగల ప్రతినిధి వర్గాన్ని పంపినది. దానికి కేంద్ర గృహనిర్మాణశాఖ కార్యదర్శి శ్రీ ధర్మవీర్ నాయకత్వం వహిస్తున్నారు. కరాచీలోని ఇండియా డిప్యూటి హైకమిషనర్ శ్రీ వి. సి విజయరాఘవన్ కూడా ఈ చర్చలలో పాల్గొంటారు.

పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి పునరావాస శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. హెచ్. మఫీ నాయకత్వం వహిస్తున్నారు..

ఇండియాకు వచ్చిన వారికి చెందిన కంపెనీలకు నష్టపరిహారం యిచ్చే సమస్యను ఈ సమావేశంలో చర్చిస్తారు.

మాచిగ్రామ్‌పై పాక్ దుండగుల దాడి

ఒక ఇల్లు దోపిడీ చేసిన వైనం

కలకత్తా, మార్చి 5—దినాజ్‌పూర్ జిల్లా బలూర్‌ఘాట్ పోలీస్ స్టేషన్‌కు చెందిన మాచిగ్రామ్‌లోని ఒక ఇంటిపై, గత ఆదివారం 50 మంది పాకిస్తాన్ జాతీయులు మారణాయుధాలతో దాడి జరిపినట్టు, నిన్న రాత్రి ఇక్కడకు అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది. దుండగులు ఆ ఇంటిని దోచుకొన్నారు. గ్రామరక్షణ దళం అక్కడకు వచ్చి దుండగులతో పోరాడాడు. రక్షణ దళానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. దుండగులు పాకిస్తాన్ సరిహద్దులోకి పారిపోయారు.

కత్తిపోట్లవల్ల ఇద్దరి దుర్మరణం

భీమవరం సమీపంలో సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, మార్చి 5— ఇక్కడకు సుమారు ఆయిదు మైళ్ళ దూరంలో గల ఉండి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఉండి, భీమవరం రోడ్డులో కత్తిపోట్ల వల్ల మరణించి వున్నట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

వీరిలో ఒకరు ముదునూరి నారాయణరాజు కుమారుడు వెంకటరాజు అని, రెండవ వారు వి. సత్యనారాయణరాజు అని గుర్తు పట్టారట.

వెంకటరాజు భౌతిక దేహం రోడ్డు ప్రక్కగానూ, సత్యనారాయణరాజు భౌతిక దేహం రోడ్డు మార్జిన్‌కు పదిగజాల దూరంలో బురదలోను పడివున్నట్టు తెలుస్తున్నది ఈ సంఘటన జరిగిన ప్రదేశంలో రెండు సైకిళ్ళుకూడా పడివున్నవట.

ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ కృష్ణమూర్తి ఈ సంఘటన జరిగిన చోటుకు వెళ్ళి అక్కడ పడివున్న కత్తిని కనుగొని స్వాధీన పరచుకున్నట్టు తెలుస్తున్నది.

ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదని ఈ కేసు విషయమై దర్యాప్తు జరుగుతున్నదని తెలియవచ్చింది.

అస్సాం అసెంబ్లీ మార్చి నాలుగవ తేదీన సమావేశమైనప్పుడు స్వదేశీయ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌కు జోహార్లు అర్పించిన పిమ్మట ఎట్టి కార్యక్రమాలు జరపకుండా వాయిదావేసినట్టు విల్లాంగ్ వార్త.

కళాశాలలలో విద్యార్థులకనీససంఖ్య

నిర్ణయించలేదని విద్యామంత్రి ప్రకటన

శ్రీ విద్యాభివృద్ధికై ప్రత్యేక పథకాలను రూపొందించినట్టు శాసనమండలిలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 5—

కళాశాలలలో విద్యార్థుల ప్రవేశానికి కనీస సంఖ్యను నిర్ణయించలేదని నేడు రాష్ట్ర శాసనమండలి సమావేశంలో విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు తెలియజేశారు.

శ్రీ ఎస్. రామకృష్ణయ్య ప్రశ్నకు మంత్రి పైవిషయాన్ని తెలియజేశారు.

అయితే కళాశాలలలో విద్యార్థుల గరిష్ట సంఖ్యను వెయ్యిగా నిర్ణయించామని ఈ విషయంలో జారీచేసిన ఆదేశాలను కాలేజీలు ఖచ్చితంగా అనుసరిస్తున్నవని చెప్పారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రశ్నకు సమాధానమిస్తూ ఏజెన్సీ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సవరించిన వేతనాల పథకం 1961 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలులోకి వచ్చిందని ఆయన తెలిపారు.

టెక్నిక్ విద్యపై నియమించబడిన ప్రత్యేక సంఘం చేసిన సిఫార్సులలో 30 సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించిందని. వీనిలో 18 సిఫార్సులు అమలులో వున్నవని శ్రీ వి. పి. రాఘవాచారి ప్రశ్నకు సమాధానంగా విద్యామంత్రి చెప్పారు.

1961-62 స్కాలర్ షిప్పులు

1961-62 స్కాలర్ షిప్పుల విషయంలో బడ్జెట్టు అంచనాలు లేనందున, విజయనగరం మహారాజ కాలేజీలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వెయ్యి రూపాయలను మంజూరు చేయలేదని ఆయన తెలియజేశారు.

విద్యాశాఖ రైట్ రెడ్డర్ బడ్జెట్టు అంచనాలను ప్రభుత్వానికి అందజేసినప్పుడు పైవిషయాన్ని పొరపాటున నాన్-ప్లాన్ బడ్జెట్టుకు బదులుగా ప్లాన్ బడ్జెట్టులో చూపించారని. తర్వాత ఆయన నాన్-ప్లాన్ బడ్జెట్టుకింద అనుబంధ పద్దులో మంజూరు చేయవలసిందని కోరగా ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా లేనందువల్ల మంజూరు కాలేదని మంత్రి వివరించారు.

1962-63 సవరణ బడ్జెట్టులో తగు సౌకర్యాలు కలిగిందామని ఈ బడ్జెట్టు ఆమోదిస్తే బదగానే సాధ్యమైనంత త్వరలో స్కాలర్ షిప్పులు మంజూరు కాగలవని అన్నారు.

బాలికలు, స్త్రీల విద్యాభివృద్ధి నిమిత్తం 20 లక్షల రూపాయల వ్యయం కాగల వివిధ పథకాలు రూపొందించబడినవని, శ్రీ ఎస్. రామకృష్ణయ్య ప్రశ్నకు ఆయన సమాధానంగా చెప్పారు.

ఏలూరులో దంపతుల దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, మార్చి 5— ఇక్కడ దక్షిణపు వీధిలో వుంటున్న శ్రీ జట్టి కనక నాగమునేశ్వరరావు, ఆయనభార్య లక్ష్మి నిన్న రాత్రి విషం త్రాగిన ఫలితంగా మరణించినట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

దంపతు లిరువురు విషం త్రాగి బాధపడుతున్న సమయంలో ఇరుగుపొరుగువారు చూశారని వీరిని వెంటనే ఆసుపత్రికి తీసుకొని వెడుతుండగా త్రోవలోనే భార్యలక్ష్మి మరణించినదని ఆసుపత్రిలో చేర్చిన కొద్దిసేపటికి భర్త మరణించారని తెలుస్తున్నది.

ఒకటవ పోలీసుస్టేషన్ ఎ. ఎస్. ఐ, శ్రీ నరసింహమూర్తి శవ పంచాయతీ జరిపి భౌతిక దేహాలను పోస్టు మార్టం నిమిత్తం పంపారు. ఈ కేసు విషయమై దర్యాప్తు సాగుతున్నదట.

ఈ దుర్ఘటనకు కారణం తెలియరాలేదు.

ఇండియా ఎగుమతులు

ఈ ఆర్థిక సంవత్సరంలో 695 కోట్ల మేరకు వుండగలవని మంత్రి శ్రీ కె. సి. రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 6—

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇండియా ఎగుమతులు సుమారు 695 కోట్ల రూపాయల మేరకు వుండగలవని భావిస్తున్నట్టు వాణిజ్య, పరిశ్రమలమంత్రి శ్రీ కె. సి. రెడ్డి నేడు చెప్పినట్టు తెలుస్తున్నది.

తన మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంటు యిష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మొత్తం గత సంవత్సరం ఇదే కాలంలో ఎగుమతుల కంటె 33 కోట్ల రూపాయలు ఎక్కువని. తృతీయ ప్రణాళిక కింద ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించిన లక్ష్యంకంటె 25 కోట్లు తక్కువని చెప్పారట.

గత సంవత్సరం అక్టోబరు నెలలో చైనా దాడి జరిపిన తర్వాత కొన్ని తరగతుల వస్తువుల పై నిర్బంధాలు విధించబడినవని, లేని పక్షంలో ఈ ఎగుమతులు యింకా పెరిగి వుండేవని ఆయన అన్నారట.

అంతర్జాతీయ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మనూభాయి షా ప్రసంగిస్తూ సమష్టి మార్కెట్‌లో చేరడానికి బ్రిటన్ యత్నాలు విఫలమైనందున ఆ మార్కెట్‌లోని దేశాలు ఇండియా సరుకులదిగుమతులపై నిర్బంధాలు తొలగించడాన్ని గురించి మనమే విడివిడిగా చర్చలు జరుపవలసి వుందన్నారు.

"మన అభివృద్ధికి చైనా కన్నుకుట్టింది"

అందువల్లనే, అది ఇండియాపై దాడి చేసిందని శ్రీ సంజీవయ్య వివరణ

కూచ్‌బీహార్ (పశ్చిమ బెంగాల్) మార్చి 5—

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో భారతదేశం సాధించిన ప్రగతికి ఓర్వలేక, చైనా మనదేశంపై దురాక్రమణ జరిపిందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య అన్నారు.

శ్రీ సంజీవయ్య నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ చైనా, కేవలం అసహనంతో మన దేశంపై దాడి జరిపిందని చెప్పారు.

మనం రెండు పంచవర్ష ప్రణాళికలు జయప్రదంగా అమలు పరచుకొన్నామని, మూడవది అమలు చేస్తున్నామని. కోట్లాది రూపాయలు వ్యయపరచి ప్రభుత్వ రంగంలో మూడు పెద్ద ఉక్కు కర్మాగారాలు నెలకొల్పుకొన్నామని శ్రీ సంజీవయ్య తమ ప్రసంగంలో వివరించారు.

చైనా తన పరిశ్రమల అభివృద్ధికి పాత పద్ధతులు సవలంబిస్తున్నదని. ఉక్కు కర్మాగారాలు నెలకొల్పుకోవడంలో రష్యా సహాయాన్ని కూడా తిరస్కరించిందని శ్రీ సంజీవయ్య అన్నారు. వ్యవసాయోత్పత్తిలో కూడా చైనా విఫలమైనదని ఆయన అన్నారు.

క్షామ పీడితమైన చైనాకు, అభివృద్ధి గాంచుతున్న ఇండియా పట్ల అసూయ కలగడం సహజమేనని శ్రీ సంజీవయ్య అన్నారు.

అసమాన శౌర్య సాహసాలతో చైనా దురాక్రమణ దారులతో పోరాడిన మన సైనికులకు శ్రీ సంజీవయ్య జోహార్లర్పించారు. మన సైనికుల శౌర్యాన్ని ఇటీవల మన సరిహద్దులను సందర్శించిన అమెరికా, బ్రిటన్ సైనికాధికారులు శ్లాఘించారని ఆయన అన్నారు.

ప్రజలు ఉదారంగా, ఇతోధికంగా రక్షణ కృషికి సహకరిస్తున్నందుకు శ్రీ సంజీవయ్య అభినందించారు. చైనా చేసిన ఏకపక్ష యుద్ధ విరమణకు తృప్తి చెందవద్దని ఆయన అన్నారు.

చైనా జాడిజరిపినప్పటివలె, ప్రజలు రక్షణ కృషికి తదు నిహాయాన్ని కొనసాగించాలని శ్రీ సంజీవయ్య ఉద్ఘాటించారు.

కూచ్ బీహార్‌కు శ్రీ సంజీవయ్య ఆగమనం

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు. ఆయనవెంట పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ దాస్‌గుప్త వున్నారు.

దాగ్‌దోగానుంచి కూచ్ బిహార్‌వరకు ప్రజలు ప్రతిచోట ఆయనకు స్వాగతమిచ్చారు. కాంగ్రెస్ అధ్యక్షుని చూడడానికి ప్రజలు రోడ్లప్రక్క చేరారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మార్గమధ్యలో కొన్నిచోట్ల ఆగారు. ప్రజలు ఆయనను పుష్పమాలాంకృతులను చేశారు.

చిన్ననీటి పారుదల పథకాలకు ప్రాధాన్యం

శాసనమండలి సమావేశంలో సభ్యుల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5 — జాతీయ రక్షణ నిధికి కమ్యూనిస్టులు ఎంత వసూలు చేశారో ప్రకటిస్తే ఆ పార్టీకి ఎంత బలమున్నదో తెలుసుకొన వచ్చునని నేడు శాసనమండలి సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కమ్యూనిస్టు పార్టీని కోరారు.

బడ్జెట్టుపై చర్చ జరుగుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పై విధంగా అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ మర్రిచెన్నారెడ్డి మొహియుద్దీన్ చర్చను ప్రారంభిస్తూ, రక్షణ నిధి వసూళ్ళలో ప్రజలను వత్తిడి చేయడం జరుగుతున్నదని ఆరోపించారు.

పేదవారు కార్మికులకు సంబంధించినంత వరకు సాధారణంగా రక్షణ నిధికి వారే విరాళాలను ఇస్తున్నారని అయితే కొన్ని పట్టణ ప్రాంతాలలో నిర్బంధంగా వసూలు చేస్తున్నట్టువార్తలు వచ్చినవని ఆయన అన్నారు.

కమ్యూనిస్టులుకూడా లక్షల రూపాయల మేరకరక్షణనిధికి వసూలుచేశారని శ్రీ మర్రిచెన్నారెడ్డి అన్నప్పుడు శ్రీ సంజీవరెడ్డి జోక్యం చేసుకుని, కమ్యూనిస్టులు ఎంత వసూలు చేశారో తనకు తెలుసునని, ఈ విషయాన్ని తాము కనిపెడుతూనే వున్నామని అన్నారు.

కమ్యూనిస్టులను ప్రజలే కనిపెట్టి మూసగలరని, శ్రీ మర్రిచెన్నారెడ్డి అన్నప్పుడు ముఖ్యమంత్రి సమాధాన మిస్తూ కమ్యూనిస్టుపార్టీ ఎంత వసూలు చేసిందో ప్రకటిస్తే తాను చాలా సంతోషిస్తానని, అప్పుడు వారికి ఎంత బలముందో తెలుసుకొనవచ్చునని చెప్పారు.

శ్రీమర్రిచెన్నారెడ్డి మొహియుద్దీన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రక్షణనిధికి విరాళ మివ్వడానికి ధనికులు ముందంజ వేయడం లేదని. తుదకు నైజాం నవాబు కూడా ఈ విషయంలో తాను నిరుపేదనని తెలియజేశారని అన్నారు.

బడ్జెట్టు ప్రతిపాదనలపై మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నుల విధానం వల్ల సామాన్యుడు పలిగిపోతున్నాడని. అందుచేత పన్నుల విధానాన్ని సామాన్యుడు చెబ్బతినకుండా వుండేటట్టు రూపొందించాలని ఆయన కోరారు.

ఆహార ధాన్యాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి దరలు పెరిగిపోకుండా ఆరికట్టడానికి తోడ్పడాలని ఆయన సూచించార

ఖమ్మం జిల్లాలో 13½ లక్షల నిధి

జిల్లా కలెక్టర్ వివరణ

ఖమ్మం, మార్చి 6— ఖమ్మంజిల్లాలో గత మాసాంతం వరకూ జాతీయ రక్షణ నిధికి మొత్తం రు 13,40,783 లు విరాళాల రూపంలో సేకరించ బడినవని జిల్లాకలెక్టర్ శ్రీ అసదుల్లా సయీద్ రెండవతేదీన పత్రికా విలేకరులతో చెప్పారు. ఈ మొత్తంలో, సింగరేణి కాలరీస్ కంపెనీ కార్మికుల విరాళాలు కూడా చేరివున్నాయి. ఇవిగాక, 2,949 గ్రాముల బంగారం 1,063 గ్రాముల వెండి, రెండు రేడియోసెట్లు, రెండు చేతిగడియారాలు, పాంపెన్ పెన్నులుకూడా రక్షణనిధి విరాళాలకు అందినట్టు కలెక్టర్ వివరించారు

ఖమ్మంజిల్లా సమాచార కేంద్రంలో జరిగిన ఈ పత్రికావిలేకరుల గోష్ఠిలో జిల్లా పరిషత్తు అధ్యక్షులు, శ్రీ జె వెంగళరావు జిల్లాపౌర సంబంధ సమాచార శాఖాధికారి శ్రీ బి. పర్వతాలరావు కూడా పాల్గొన్నారు

జాతీయ రక్షణబాండ్లు రు. 74,000-లకు జిల్లాలో కొనుగోలు చేయబడినవని, డిఫెన్సు సర్టిఫికెట్లు రు. 100-లు, రక్షణ సేవింగ్స్ బాండ్లు రు. 570 లు విలువుగలవికూడా కొనబడినవట.

గ్రామీణ స్వయంపోషక సేవాదళ నిర్మాణం విషయం తెలుపుతూ, ఇప్పటికి మొదటి జట్టులో 278 మందికి దళపతుల శిక్షణ యివ్వడం జరిగిందని, సేవాదళాలకు శిక్షణ యిచ్చే కార్యక్రమం వెంటనే అమలు జరుగుతుందని జిల్లాకలెక్టర్ చెప్పారు.

జిల్లాలో ఆహారపరిస్థితి, ఉత్పత్తి కృషిని గురించి కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరం వరిపంట కొంచెం దెబ్బతిన్నదన్నారు. జొన్నపంట మాత్రం ఆశించినదానికన్నా అధికంగానే, తృప్తికరంగా, వుందని అన్నారు. మొత్తం మీదచూస్తే సాధారణంగా, పంటల పరిస్థితి పెద్ద సంతృప్తికరంగా మాత్రం లేనట్టు కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

ఆయా సమితుల ప్రాంతాలలో రక్షణ సంఘాలలో సభ్యులుగావున్న పోలీసుఉద్యోగులు కొందరు సంఘ సమావేశాలకు హాజరు కావడంలేదన్నది తాము దృష్టికి తీసుకొంటున్నామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో శాంతిభద్రతలు చక్కగా వున్నాయన్నారు

కృష్ణా జిల్లాలో 22 లక్షల నిధి సేకరణ

బందరు, మార్చి 6—జాతీయ రక్షణ నిధికి కృష్ణాజిల్లాలో గత నెల 27 వ తేదీ వరకు 22 లక్షల రూపాయలు వసూలైంది. కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ. కరీం, తదితర అధికారులు, మునిసిపల్ కమిషనర్ శ్రీ మీర్జా అన్వర్ బేగ్ ఇంటింటికి తిరిగి విజ్ఞప్తులుచేస్తూ వసూళ్ళు చేస్తున్నారు.

దేవాదాయ శాఖ కమిషనర్ పాలకొల్లు రాక

పాలకొల్లు, మార్చి 6— దేవాదాయ, ధర్మాదాయ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య, డిప్యూటీ కమిషనర్ శ్రీ వి. కోదేశ్వరరావు, అసిస్టెంటు కమిషనర్ శ్రీ గోపాలకృష్ణయ్య ఇటీవల ఇక్కడ శ్రీ క్షీరరామలింగేశ్వర స్వామి దేవస్థానం సందర్శించారు.

వారికి శ్రీయుతులు బోళ్ళ వెంకటనుబ్బారావు, మామిడి సత్యనారాయణ, వీరేశ్వరరావు, చెరుకూరి రాజగోపాలరాజు దేవాలయ మర్యాదలతో స్వాగతం ఇచ్చారు.

శ్రీ లక్ష్మయ్య దేవాలయాభివృద్ధికి కొన్ని సూచనలు చేశారు.

ముఖ్యంగా దేవుని హాలు నిర్మాణం ఒక నెలలో పూర్తికావాలన్నారు.

ఇటీవల అగ్నిప్రమాదం జరిగిన భవన నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేట్లు వచ్చవలసిందిగా చెప్పారు.

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, మార్చి 6—

వెండి 1 కి॥ గ్రా॥	232-00
.. 10 గ్రా॥	2-35

బొంబాయి మార్కెట్

అమెరికన్	160 50
వేరుశనగ	213-00
అవిసెగింజలు	82-75
పత్తి గింజలు	93 00

ధాన్యం

పాత అక్కుళ్ళు ధాన్యం 75 కి॥	27-50
పాత యస్. కె. కె. ధాన్యం ..	29-00
పాత 24 నెంబరు ధాన్యం ..	33-00 34-00
కొత్తఅక్కుళ్ళుధాన్యం 75 .. లుగల	23-25
పాత అక్కుళ్ళు బియ్యం 100 కి॥	57-00
పాత యస్. కె. కె. .. 100 కి॥	62-00
పాత నెంబర్లు .. 100 కి॥	78-00
కొత్త అక్కుళ్ళు .. 100 కి॥	46-00

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	200-00
పాతవి	240-00
రాజమండ్రిలో కొత్తవి	180-00
పాతవి	218-00
అమలాపురంలో కొత్తవి వెయ్యి	180-00
పండువి	205-00
పాలకొల్లులో కొత్తవి	180-00
.. పాతవి	205-00

అహింసామూర్తి రాజెన్ బాబు

మాజీ రాష్ట్రపతికి ఆంధ్రుల జోహార్లు

గుంటూరు, మార్చి 6 — పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యాన ఒకటవ తేదీ సాయంత్రం గాంధిపార్కులో శ్రీ నడింపల్లి నరసింహారావు అధ్యక్షతను సానుభూతి సభ జరిగింది

శ్రీయుతులు మేడూరి నాగేశ్వరరావు, షేక్ గాలిబ్ సాహెబ్, చేబ్రోలు హనుమయ్య, రాచపూడి వెంకటసుబ్బారావు, కృష్ణమూర్తి, పి. ఆదినారాయణ గుప్తా డి. వి ఎల్. నారాయణ, కొత్తూరు వెంకటేశ్వర్లుగారలు ప్రసంగించారు.

తర్వాత సభలో ప్రవేశపెట్టబడిన సానుభూతి తీర్మానం ప్రజలందరు రెండు నిమిషాలు మౌనంగా నిలుచుని ఆమోదించారు.

సదాశివ టైప్‌రైటింగు ఇన్స్టిట్యూట్, ది గుంటూరు షాప్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ది గుంటూరు టెక్స్‌టైల్ డీలర్స్ అసోసియేషన్ వారు సభలు జరిపి సానుభూతి తీర్మానాలు చేశారు.

గుంటూరు పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన మాజీ రాష్ట్రపతి, అజాతశత్రువు రాజెన్ బాబు నిర్యాణానికి సంతాపం వెల్లడిస్తూ సభ జరిగింది.

పెద్దబజారు పోలేరమ్మగుడి ఆవరణలో జరిగిన ఈ సంతాపసభకు శ్రీ కట్టా పెద నరసింహారావు అధ్యక్షత వహించారు. సుమారు వెయ్యిమంది తాపీవారు ఒకరోజు పని మానివేసి రాజెన్ బాబు మృతిపట్ల తమ సంతాప, సానుభూతులు ప్రకటించారు.

నూజివీడు

డాక్టర్ రాజేంద్రప్రసాద్ అస్తమించారన్న వార్త వినగానే నూజివీడులో పాఠశాలలు, బ్యాంకులు, వ్యాపార సంస్థలు, దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేశారు, విచార సూచకంగా గాంధి చౌక్‌లో నల్లజెండా ఎగురవేశారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు మేకా విద్యుత్‌కుమార్ అప్పారావు, డి. వి. రామాచార్యులు, వల్లగాని గోపాలస్వామిగారలు రాజెన్ బాబు రాజనీతిని, గుణగణాలను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు.

గుడివాడ

గుడివాడలోని వాణిజ్య, విద్యా, సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేశారు. రిక్షా డ్రైవర్స్ యూనియన్ వారు హర్తాళ్ జరిపారు. సాయంత్రం ఊరేగింపు జరిగింది.

ఈ సందర్భంలో జరిగిన అఖిలపక్షసంతాప సభకు శ్రీ కటారి సత్యనారాయణ రావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మాని కొండ సత్యనారాయణ, ఎస్. వి. ఎస్. బ్రహ్మానందం, కోగంటి రాజబాపయ్య, కె. కృష్ణారెడ్డి, అట్లూరి సీతారామయ్య, గుళ్ళపల్లి గోపాల కృష్ణమూర్తి, పెమ్మేటి వెంకటరావు, సాధు సుబ్రహ్మణ్యం తదితరులు సభలో ప్రసంగించారు.

తర్వాత సభలో సంతాప తీర్మానంచేశారు హైస్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు వేరుగా సంతాప సభ జరిపారు.

కర్నూలు

కర్నూలులో ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, దుకాణాలు, కాఫీ హోటళ్ళు మూసివేశారు. సాయంత్రం కొండారెడ్డి బురుజు వద్ద శ్రీ పాలాటి రామయ్య అధ్యక్షన సంతాప సభ జరిపారు.

శ్రీయుతులు ఎస్. నాగప్ప, కానుల తిమ్మయ్య తదితరులు రాజర్షికి జోహారు లర్పించారు. వివిధ సంస్థల ఆధ్వర్యాన విడివిడిగా పట్టణంలో సంతాప సభలు జరిగాయి.

నరసాపురం

నరసాపురంలో వివిధ వ్యాపార సంస్థలు ఇతర కార్యాలయాలు ఒకటవ తేదీన మూసివేశారు.

రాజెన్ బాబు మృతికి సంతాపం ప్రకటిస్తూ బార్ అసోసియేషన్‌వారు సంతాప ప్రకటన చేశారు.

వైరా

వైరాలో జట్టల దుకాణాలు, కిల్లీ, సోడా కొట్లు, కాఫీ హోటళ్ళు మూసివేశారు. కిరాణా వర్తకులు శ్రీ పోలా రాములు గుప్త అధ్యక్షతన సంతాప సభ జరిపారు.

ఖమ్మం

ఖమ్మం జిల్లా పత్తికారతయితల సంఘం కార్యవర్గం రెండవ తేదీన సమావేశమై రాజెన్‌బాబుకు జోహారు లర్పిస్తూ సంతాప తీర్మానం చేశారు.

ఈ సందర్భంలో ఖమ్మం పట్టణంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతను సంతాపసభ జరిగింది.

వీరవల్లి

కృష్ణాజిల్లా వీరవల్లిలో సమితి కార్యాలయం, విద్యా, తదితర సంస్థలు, దుకాణాలు మూసివేశారు. శ్రీ లంక కనకయ్య అధ్యక్షతను సంతాప సభ జరిపారు. శ్రీయుతులు కె కోదేశ్వరరావు, కె.వి. నారాయణగారలు సభలో మాట్లాడారు. సంతాప తీర్మానం చేయబడింది

ఉయ్యూరు

ఉయ్యూరు జూనియర్ హిందీ పండిట్స్ ట్రెయినింగ్ కాలేజిలో శ్రీ వంగల కృష్ణదత్తశర్మ అధ్యక్షతను జరిగిన సభలో శ్రీయుతులు గబ్బిట దుర్గా ప్రసాదరావు, గాయత్రీ దైవజ్ఞవసుశర్మ, హరిహనుమత్ శాస్త్రి మారుతి గంగాధరశాస్త్రి తదితరులు రాజెన్‌బాబుకు శ్రద్ధాంజలి సమర్పించారు శ్రీ గణపవరపు సుబ్రహ్మణ్య శర్మ వందన సమర్పణ చేశారు.

శ్రీ లలిత కళా సమితివారు కిసాన్ హోమ్‌లో డాక్టర్ కె. రంగారావు అధ్యక్షతన సమావేశమై సంతాప తీర్మానం చేశారు.

వెంకటాచలం

వెంకటాచలంలో సమితి అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి దశరథరామిరెడ్డి అధ్యక్షతన సంతాప సభ జరిగింది. సభలో అంతా రాజర్షి ఆత్మశాంతికి మౌనం పాటించారు. డాక్టర్ ఎం. వి. కృష్ణారెడ్డి, శ్రీ తిరువీధుల రామకృష్ణయ్య తదితరులు ప్రసంగించారు.

గజపతినగరం

మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మృతికి సంతాపం తెలియజేయడానికి గజపతినగరం పంచాయతీ సమితి అధ్యక్షాన ఒకటవ తేదీన బహిరంగసభ జరిగినది.

ఈ సంతాప సభకు స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ జె. పార్వతీశ్వరశాస్త్రి అధ్యక్షత వహించారు.

రాజెన్‌బాబు జీవిత విశేషాలను వివరిస్తూ స్థానిక వైద్యాధికారి, శ్రీ ఎం. వి. రమణమూర్తి, (వ్యవసాయ విస్తరణాధికారి) శ్రీ పొట్టా వీరభద్రరావు శ్రీ పి. వి. కృష్ణార్జునులు ప్రభృతులు ప్రసంగించారు.

తదుపరి సభికులంతామౌనంగా నిలబడి ఆయన ఆత్మశాంతికై ప్రార్థన చేశారు.

విజయవాడ, గాంధీ మునిసిపల్ హైస్కూలులో రాజెన్‌బాబు నిర్యాణానికి సంతాప సూచకంగా జరిగిన సభలో డాక్టర్ టి. వి. ఎన్. చలపతిరావు ప్రసంగిస్తున్న దృశ్యం

ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సిబ్బంది వేతనాలు

1951 నుంచి పునర్వ్యవస్థీకరించిన స్కేల్స్ అమలుకు జిల్లా బోర్డు నిర్ణయం

ఉపాధ్యాయుల జీతాల పెంపుదలకు ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, మార్చి 6—

భద్రాచలం ఎజెన్సీలో పనిచేస్తున్న వైద్య, ఆరోగ్య శాఖా సిబ్బందికి పునర్వ్యవస్థీకరించిన వేతనాల స్కేలును 1959 అక్టోబర్ నుంచి అమలు జరపాలని, పాత బకాయిలను ఈ నెలాఖరులోగా చెల్లించాలని ఎజెన్సీ జిల్లా బోర్డు నిర్ణయించినది.

ఎజెన్సీ పాఠశాలలలో పనిచేయు ఉపాధ్యాయులకు 1961 ఏప్రిల్ నెల నుంచి పునర్వ్యవస్థీకరించిన వేతనాలను అమలు పర్చాలని, బకాయిలను ఈ నెలాఖరులోగా చెల్లించాలనికూడా ఎజెన్సీ జిల్లా బోర్డు ఇటీవల ఖమ్మంలో జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎ. అసదుల్లా సయీద్ అధ్యక్షతన సమావేశమయి నిర్ణయించినది.

గుమ్మూరు, భద్రాచలంవద్ద గోదావరి నది దాటడానికి ఉపయోగిస్తున్న పడవలను బూరుగుంపాడు, భద్రాచలం సమితులకు అప్పగించాలనికూడా నిర్ణయించారు.

భద్రాచలంలో వచ్చే శ్రీరామనవమి ఉత్సవాలకు ఖర్చును మంజూరు చేశారు.

ఎజెన్సీ ప్రాంతంలో పంచాయతి సమితులు ఏర్పరచడం దృష్ట్యా, వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి ఏజెన్సీ జిల్లా బోర్డు రద్దు కానున్నదని తెలుస్తున్నది.

ఖమ్మం జిల్లాలో బొగ్గు కొరత

వైరా, మార్చి 6 — ఖమ్మంలో బొగ్గు సప్లయి కొరత తీవ్రంగా యేర్పడ్డట్టు తెలుస్తున్నది. వంటబొగ్గు పరిశ్రమలకు వాడే బొగ్గు ఏదీ తగినంత లభ్యంకావడంలేదు. తగినంత సప్లయ్ లేక పోవడమే దీనికి కారణంగా తెలుస్తున్నది.

టన్ను 1 కి.రు28లు అమ్మవలసిన బొగ్గు సుమారు రు 58 ల వరకూ అమ్మబడుతున్నట్టు తెలుస్తున్నది.

బొబ్బిలి హైస్కూలు వార్షికోత్సవం

శ్రీకాకళం, మార్చి 6— బొబ్బిలి బహుజన్నార్థ సారక ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఇటీవల బొబ్బిలిలో శ్రీపెద్దింటి రామస్వామి నాయుడు అధ్యక్షతన జరిగింది.

శ్రీ కె అప్పయ్య నివేదిక చదివారు ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. రాజగోపాల నాయుడు అతిథులను పరిచయం చేశారు.

కొవ్వూరు సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జటావల్లభుల పురుషోత్తం ప్రసంగించారు.

విద్యార్థులు, కృష్ణార్జున విజయంలో ఒక దృశ్యం, "క్రీనీడలు" హరిశ్చంద్ర ఏకపాత్రాభినయం ప్రదర్శించారు.

బొత్రి రాగిగనుల ఉత్పత్తి ప్రమాణాన్ని సాలుకు 21,000 టన్నుల వరకు పెంచడానికి ఇండియా ప్రభుత్వం సన్నద్ధమయినట్టు న్యూఢిల్లీ వార్త.

నాటిన కదంబవృక్షం ఛాయలో జరిగిన ఈ సభలో రాజెన్‌బాబుకు జోహారు లర్పిస్తూ శ్రీయుతులు యర్రమిల్లి నరసింహారావు, వారణాసి విశ్వేశ్వరరావు, విడదవోలు మృత్యుంజయరావు, గాదేపల్లి సూర్యనారాయణ మూర్తి, కోడూరి రామరాయశర్మ, కలిదిండి సత్యనారాయణ రాజు, వంపెద్దు మబ్బారావు, రాయనపు రామమూర్తి, సేఠ్ శ్వేర్ చంద్ కాంతిలాల్, సూరిబచ్చి శ్రీరాములు, కొత్రావులపల్లి సుబ్బారావు ప్రసంగించారు.

భట్టిప్రోలు

రాజెన్‌బాబు మరణ వార్త వినిన తోడనే భట్టిప్రోలులోని చిత్రలేఖకులు ఆ నాటి ఫలి మానివేసి, సంతాప సమావేశం జరిపారు.

రాజ్యాంగంలోని 311 వ నిబంధన సవరణ ప్రతిపాదన

భారతీయ మజ్‌దూర్ సంఘం కార్యదర్శి విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, మార్చి 6— అఖిలభారత మజ్‌దూర్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దత్తోపంత్ తెంగడి ఇక్కడ ఒక పత్రికా ప్రకటన చేస్తూ, రాజ్యాంగంలోని 311 నిబంధనను సవరించాలనే ప్రతిపాదనను అసమంజసమైనదని, ప్రజా స్వామిక విరుద్ధమైనదని విమర్శించారు.

ప్రభుత్వం, దాని ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు వుండవలసిన ఈ తరుణంలో ఈ ప్రతిపాదన చెడు ఫలితాలను కలుగజేస్తుందని ఆయన ఆ ప్రకటనలో ఆరోపించారు.

ఈ ప్రతిపాదనను ఆమోదిస్తే, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాస్వామిక హక్కులను కోల్పోతారని కూడా ఆయన వివరించారు. ఈ ప్రతిపాదనను భారతీయ మజ్‌దూర్ సంఘం ప్రతిఘటిస్తుందని ఆయన తెలిపారు.

హనుమాన్ జంక్షన్‌లో ఓవర్ హెడ్‌ట్యాంక్ నిర్మాణం

తాము సహాయం చేయగలమని శ్రీ అల్లూరి బాపినీడు హామీ

హనుమాన్ జంక్షన్, మార్చి 6— పెదపాడు పంచాయతి సమితి, అప్పనపీడు పంచాయతీ, స్థానిక గ్రామస్థుల సహకారంతో, 12 వేల రూపాయల ఖర్చుతో నిర్మించబడిన సమితి జూనియర్ బేసిక్ పాఠశాల భవనానికి పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు పెదపాడు సమితి అధ్యక్షులు శ్రీ వి దశరథరామయ్య అధ్యక్షత వహించారు.

పాఠశాల ఆవరణలో నూజివీడు తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆలపాటి లక్ష్మయ్య జాతీయ జెండా ఎగురవేశారు.

హనుమాన్ జంక్షన్ మూడు పార్లమెంటు స్థానాలకు, నాలుగు శాసనసభా నియోజకవర్గాలకు నాలుగు బ్లాకులకు, రెండు తాలూకాలకు రెండు జిల్లాలకు కూడలి అయిన వ్యాపార కేంద్రమని, ఇక్కడ ప్రయాణీకులు, స్థానికులు కూడా మంచినీటిసౌకర్యాలులేక నానాఅవస్థలు పడుతున్నారని, కావున వోవర్ హెడ్ ట్యాంక్ ఎంతో అవసరమని, స్థలంకూడా కలదని. పెదపాడు సమితితోపాటు, నూజివీడు, వీరవల్లి, మునునూరు, సమితులు కృష్ణా పశ్చిమగోదావరిజిల్లా పరిషత్తులుకూడా ఈ వోవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటుకు సహాయం చేయవచ్చునని, ముఖ్యంగా స్థానిక, ప్రాంతీయ పంచాయతీలు, గ్రామస్థులు సహకారాలుంటే అనతి కాలంలోనే వోవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు కాగలదని శ్రీ దశరథరామయ్య తమ అభిప్రాయం వెలిబుచ్చారు.

నూజివీడు తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. లక్ష్మయ్య, సమితి అధికారి శ్రీ ఎం. పళ్ళంరాజు ప్రసంగించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు మాట్లాడుతూ, కూడలి స్థలమైన హనుమాన్ జంక్షన్‌లో పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ యాజమాన్యాన మిడిల్ స్కూల్ మాత్రమే కాక హైస్కూల్‌ను కూడా ఏర్పాటు చేయడంలో తమ శక్తివంచన లేకుండా కృషి చేయగలమని అన్నారు.

మంచినీటి సౌకర్యం కోసం స్థానికులు, పంచాయతీవారు, సమితివారు సహకరించి కృషి చేసుకుంటే ప్రభుత్వంనుంచి, పరిషత్ నుంచి కూడా సహాయం అందజేయడంలో తమ శక్తివంచనలేకుండా కృషిచేయగలమని ఆయన వాగ్దానం చేశారు.

అధికార, అనధికారులు హనుమాన్ జంక్షన్ రాగానే స్థానిక పంచాయతీ అధ్యక్షులు శ్రీ జరుగు పోతిరాజు స్వాగతం చెప్పారు. అతిథులకు శ్రీ జె. పోతిరాజు అల్పాహార విందు చేశారు.

చక్కెర పరిశ్రమలో ఏర్పడిన సంక్షోభాన్ని తొలగించడంలో మిల్లుయజమానులు, ఉత్పత్తిదారులు, కార్మికులు సహకరించాలని యు. పి. ముఖ్యమంత్రి శ్రీ గుప్తా విజ్ఞప్తి చేసినట్టు లక్నో వార్త.

ధర్మసాగర్ చెరువు వద్ద పోలీసు కాల్పులు

వరంగల్లు జిల్లా కలెక్టర్ ప్రకటన

వరంగల్, మార్చి 6—ఇక్కడకు 14 మైళ్ళ దూరంలో వున్న ధర్మసాగర్ చెరువు వద్ద మొన్న జరిగిన పోలీసు కాల్పులలో ఎవరికి గాయాలు తగలలేదని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ధర్మసాగర్ గ్రామానికి చెందిన సుమారు రెండువందల మంది రైతులు బలవంతంగా చెరువు తూము తెరవడానికి ప్రయత్నించారని, కాగా పోలీసులు గాలిలోకి తూటాలు పేల్చారనిఆయన తెలియజేశారు.

వరంగల్ పట్టణానికి ఈ ధర్మసాగర్ చెరువు నుంచి నీరు సరఫరా అవుతుంది.

నంద్యాల సమీపంలో బస్సు ప్రమాదం

20 మందికి గాయాలు

నంద్యాల, మార్చి 6 — ఇక్కడ సమీపంలో బలపనూరు గ్రామంవద్ద రెండవతేదీన ఒక బస్సుకు ప్రమాదం సంభవించి వాగులోనికి పడిపోయింది.

ఈ సందర్భంలో 20 మందికి స్వల్పంగా గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది. నంద్యాల ఆర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ టి.యన్. రామచంద్రరావు, పాఠ్యం ఇన్‌స్పెక్టరు శ్రీ జయపాల్ తేనును దర్యాప్తుచేస్తున్నారు.

కనుమలకాల్వలో అగ్నిప్రమాదం

నంద్యాల, మార్చి6— నంద్యాలకు సమీపంలోగల కనుమలకాల్వ అను గ్రామంలో ఆకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభవించి 193 కొట్టాలు, 4 గడ్డివాములు అగ్నికి ఆహుతియైనవి. నంద్యాల అగ్నిమాపక దళంవారు శ్రీ రంగస్వామి అధ్వర్యాన వెళ్ళి మంటలను ఆర్పారు. సుమారు 12 వేల రూపాయల విలువగల ఆస్తి నష్టమైనట్టు అంచనా వేయబడింది. ఈ ప్రమాదం రెండవ తేదీన జరిగింది.

మహారాష్ట్రలో విదర్భ ప్రాంతీయ సైనిక దళాలకు చెందిన 30 మంది ఉత్తమ అభ్యర్థులకు ఈ సంవత్సరం చేతి గడియారాలను బహూకరించినట్టు బొంబాయి వార్త.

ఆకాశవాణి

శుక్రవారం, మార్చి 8

(శక 1884 ఫాల్గుణ 17)

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆంగ్లమున వార్తలు, 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుంచి రిలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషాలు, 7-20 గాంధీ మార్గం, 7-30 అల్లం కోటీశ్వరరావు: గోటువాద్యం, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 హైదరాబాద్ వలె. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 విశ్వవిద్యాలయాలు (హైదరాబాద్ నుంచి రిలే), 1-30 సినిమా సంగీతం 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి - (రూపకం) (హైదరాబాద్ నుంచి రిలే). 7-45 సంగీత కచేరి (మద్రాస్ నుంచి రిలే), 8-55 నేటివిశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఇండియా - చైనా భూతం, 9-30 నాటిక (హైదరాబాద్ నుంచి రిలే), 9-45 అల్లం కోటీశ్వరరావు: గోటువాద్యం, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ. (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-40 ఆంగ్లమున వార్తలు, 6-45 భక్తిరంజని: దేశభక్తి గీతాలు, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 ప్రస్తుతాంశం, 7-20 గాంధీమార్గం (విజయవాడ నుంచి రిలే) 7-30 శాస్త్రీయ సంగీతం, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి పాటలు, 8-30 వి. బి. నీలారావు: వీణ, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుంచి రిలే), 1-00 రేడియో కళాశాల. విశ్వవిద్యాలయాలకు కదంబ కార్యక్రమం సమర్పణ; నిజాం కాలేజీ విద్యార్థులు ఇండియన్ మార్ట్యూన్స్. 1-50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాద్ బి వలె. 2-30 హైదరాబాద్ బి వలె. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 7-00 తెలుగులో వార్తలు. 7-45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుంచి రిలే), 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఇండియా - చైనా భూతం, 9-30 ఒప్పందాలు - నాటిక. హిందీ మాతృకకు తెలుగు: డి. మహీధర్, 10-30 ఆంగ్లమున వార్తలు, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

89.42 మీ. (3,350 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె. మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన. ఎస్. శ్రీనివాసశర్మ: మోహిని. సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థులకార్యక్రమంచేతభక్తిగీతం 7-30 జయభేరి - రూపకం 7-45 హైదరాబాద్ ఎ వలె, 9-45 వి బి. నీలారావు: వీణ. 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416.7 మీ. (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం, 7-05 వాద్యసంగీతం 8-00 మధురగీతం. మ॥ 1-00 హిందూస్థానీ సంగీతం, 1-30 గానమంజరి, 1-50 గీతమంజరి, 2-40 విరామ సంగీతం. 2-45 పాఠశాలలకు (తెలుగు) సా॥ 5-30 మధుర వీణ: నీలయ విద్వాంసుడు, 6-00 భజన్, 7-45 రామ్నాడ్ కృష్ణన్ - చిత్తూర్ గోపాల కృష్ణన్: వయొలిన్; మద్రాస్ ఎ. కణ్ణన్: మృదంగం; టి. ఎస్. విల్వాద్రి అయ్యర్: ఘటం. 9-00 వార్తాగోష్ఠి. 9-15 కదంబ. 9-30 మెల్లిసై 9-40 సంగీతామృతం - లాల్‌గుడి. జి. జయరామన్: వయొలిన్; లాల్‌గుడి శ్రీమతి: వయొలిన్. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

60.98 మీ. (4,920 కిలోసై)

ఉ॥ 6-40 ఆంగ్లంలో వార్తలు. 6-45 మద్రాస్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి, 7-30 మద్రాస్ ఎ వలె, 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 గీతమంజరి, 1-50 తెలుగులో వార్తలు, 2-00 మధుర గీతం సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 ఆంగ్లమున వార్తలు, 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం) 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతమాల 7-30 జయభేరి - రూపకం (తెలుగు, హైదరాబాద్ నుంచి రిలే) 7-45 మద్రాస్ ఎ వలె, 8-55 నేటి విశేషం, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30, ఆంగ్ల ప్రసంగం, 9 45 పాశ్చాత్య సంగీతం 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 ప్రసార సమాప్తి.

నోటిఫికేషన్

గవర్నమెంట్ కాంపౌండర్స్ (సబ్‌మెంటల్) పరీక్ష

మార్చి 1963 (ఆంధ్ర ప్రాంతం)

ఆంధ్రప్రాంతం, గవర్నమెంట్ కాంపౌండర్స్ (సబ్‌మెంటల్) పరీక్ష 1963 మార్చి 19 వ తేదీన విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీలో జరుగునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

అభ్యర్థులు తమ దరఖాస్తులను, కాంపౌండర్స్ ఎగ్జామినర్స్ బోర్డు డిప్యూటీ చైర్మన్ మరియు దళాధిపట్నం ఆంధ్ర మెడికల్ కాలేజీ ఫార్మకాలజీ శాఖ ప్రొఫెసర్ వారికి, పరీక్ష రుసుంకింద 12 రూపాయలు "xxiii. J. మెడికల్ మిస్‌లేనియస్" అకౌంట్ కింద ఏ ప్రభుత్వ ట్రెజరీలో నయినా చెల్లించి పొందిన చలానాతోపాటు, 1963 మార్చి 9 వ తేదీలోగా చేరునటుల పంపాలి.

చెయిర్మన్
బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్
ఫర్ కాంపౌండర్స్

దరఖాస్తు

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం

ప్రాచ్యేతర రాజ్యాలు ఇచ్చిపుచ్చుకొనే ధోరణి అవలంబించాలి"

— సమితి కార్యదర్శి ఊథాంట్ విజ్ఞప్తి

న్యూయార్క్, మార్చి 6 —

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై జెనీవాలో జరుగుతున్న సంభాషణలు "గణిత విన్యాసం"గా మారినవని, అంతర్జాతీయ ఒప్పందం కుదుర్చుకొనడానికి వీలుగా ఉభయ పక్షాలు ఇచ్చిపుచ్చుకొనే ధోరణి అవలంబించాలని సమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

న్యూయార్క్‌లో జెరిగిన "ఎకనమిక్ క్లబ్"లో మాట్లాడుతూ ఒక వర్గం వ్యక్తుల కోసం మానవాళి సాధించిన అపూర్వవిజయాలన్నీ ధ్వంసం కావలసిందేనా అని ఆయన ప్రశ్నించారు.

భూమిపై జీవాలన్నీ తుడిచిపెట్టుకుపోవడానికి అవకాశ మిచ్చే విధంగా మానవజాతి స్థితను, సహనాన్ని కోల్పోయిందా ? అని ఆయన ప్రశ్నించారు.

ఊథాంట్ ఇంకా ఇలా అన్నారు:

"మానవ జాతి అంత్యదశ సమీపించిందని నేను విశ్వసించడంలేదు. మొత్తం ప్రపంచమే తనకు తానుగా అహంతి అత్యాయ స్థితికి దిగజారిందని నేను భావించలేను.

"ఈ ఉద్రిక్త వాతావరణంలో రాజీపడి పలెనన్న ధోరణి అత్యవసరం. ప్రపంచ వ్యవహారాలలో ఏ ఒక్క వర్గం అభిప్రాయాలు నూటికి నూరుపాళ్ళు సరియైనవి కావు. అదేసమయంలో మరొక వర్గం నూటికి నూరుపాళ్ళు తప్పుచేయదు.

"ప్రతి అంతర్జాతీయ ఒప్పందాలలోను కొంత రాజీ ధోరణి దోగుతూ వుంటుంది.

"ప్రపంచ శాంతి వర్ధిల్లగలదని ఆశించడానికి తగినట్లుగా జెనీవా సంభాషణలలో అభివృద్ధి జరగలేదు. అంతర్జాతీయ తనిఖీలపై ఉభయ పక్షాలు అంగీకరించి వున్నప్పటికీ, వాటి సంఖ్య విషయంలో భేదాలు ఇంకా అలగే వున్నవి.

"కొద్దిపాటి సుహృద్భావంతో, ఇచ్చిపుచ్చుకొనే ధోరణి అవలంబించిన పక్షంలో త్వరలో ఒక ఒప్పందం కుదుర్చుకొనడం సాధ్యపడగలదనే నేను గట్టిగా అభిప్రాయపడుతున్నాను.

"తన భూభాగంలో సాలినా మూడు సార్లు కంటే ఎక్కువ తనిఖీలు జరగరాదని రష్యా పట్టువడుతున్నది అయితే, కనీసం ఏడు సార్లు తనిఖీకి అంగీకరించాలని బ్రిటన్ కోరుతున్నది.

"అమెరికన్‌లు, రష్యన్‌లతో సహా మొత్తం మానవజాతి అత్యంత ప్రమాద స్థితిలో వున్నదన్న విషయం వాస్తవం. ఈ ప్రమాదం స్వభావాన్ని సరిగా అవగాహన చేసుకున్నట్లయితే సమస్యగా మనం దాన్ని నిరోధించగలమని ఆశించవచ్చు.

"మనం కొత్త దృక్పథంతో ఆలోచించడం నేర్చుకొనాలి. అన్నిపక్షాలు విధ్వంసానికి దారితీస్తున్న సైనిక పోటీని నివారించడానికి ఎట్టి త్యాగాలు తీసుకొనాలన్నదే ఈనాడు మనం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య"

సింహళానికి అమెరికా సహాయం నిలుపుదల

మాస్కోలోని కొలంబో రాయబారి వ్యాఖ్య

మాస్కో, మార్చి 6—సింహళానికి అమెరికా ఆర్థిక సహాయాన్ని నిలిపివేయడాన్ని గురించి ఇజ్వెస్తియా విలేకరితో సింహళం రాయబారి శ్రీ టి. బి. సుబాసింఘే మాట్లాడుతూ తమ అభిప్రాయాలకు అనుగుణంగా సింహళం వ్యవహరించేటట్టు వత్తిడి తీసుకొని రావాలన్న వాంఛను ఈ చర్య ద్వారా అమెరికా వెలిబుచ్చిందని అన్నారు.

అమెరికా నుంచి సింహళం తీసుకొన్న ఋణానికి, అంతకంటె ఎక్కువ మొత్తాన్నే చెల్లించిందని, అది ఆర్థిక సహాయం నిలిపివేయడంవల్ల తమ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం ఎడబోదని ఆయన చెప్పారు

పాఠశాలల విద్యార్థులకు వండడానికి పాలపొడిని అమెరికా సరఫరా చేసిందని ఆయన చెప్పారు.

అమెరికా ఇచ్చిన ఋణానికి తాము నూటికి అయిదు వంతుల వడ్డీ చెల్లించవలసి వుంటుందని ఆయన చెప్పారు.

శ్రీ జె. కె. గాల్‌బ్రేత్

న్యూఢిల్లీ, మార్చి 6— ఇండియాలో అమెరికా రాయబారి ప్రొఫెసర్ జె. కె. గాల్‌బ్రేత్ నిన్న కామన్‌వెల్త్ శాఖ కార్యదర్శి శ్రీ వై. డి గుండేవియాను కలుసుకున్నారు

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ రాయబారి, బ్రిటిష్ హైకమిషనర్‌లు కూడా విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె దేశాయ్‌ను కలుసుకున్నారు.

రాజెన్ బాబు మృత దేహానికి మార్చి ఒకటవ తేదీన సైనిక లాంఛనాలతో దహన సంస్కారాలు జరిపారు. వేలాది పౌరులు విషాద వదనాలతో పాట్నా వీధులలో ఆయన మృతకాయం వెంట స్మశాన వాటికకు వెడుతున్న సందర్భంలో తీయబడిన ఒక దృశ్యం

"కిరసనాయిలుపై పన్ను విధించకండి"

నిత్యజీవితావశ్యక వస్తువులపై సుంకాలు తగ్గించాలని రాజ్యసభలో సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 6—

కొత్త బడ్జెట్టుపై నిన్న రాజ్యసభలో జరిగిన చర్చలో పెక్కుమంది సభ్యులు పన్నుల హెచ్చింపును సమర్థించినప్పటికీ, కిరసనాయిల్ తదితర నిత్యజీవితావశ్యక వస్తువులపై పన్ను తొలగించాలని విజ్ఞప్తి చేశారు

పాలింగ్ కమిషన్ మాజీ చైర్మన్ శ్రీ వి. టి. కృష్ణమాచారి ప్రసంగిస్తూ ఇప్పటి పరిస్థితులలో ఈ రకమైన బడ్జెట్టు ప్రతిపాదనలు అనివార్యమని అన్నారు.

ప్రజా-సోషలిస్టు సభ్యుడు శ్రీ ఎమ్. ఎస్. గురుపాదస్వామి బడ్జెట్టు ప్రతిపాదనలను స్థూలంగా సమర్థించారు.

జనసంఘం నాయకుడు శ్రీ వాజపాయీ మాత్రం సామాన్య మానవుని జీవన వ్యయ సమస్యాన్ని పెంచే పన్నులను మాత్రం ఉపసంహరించాలని కోరారు.

మాజీ ఉపమంత్రి శ్రీ ఎన్. ఎన్. మిశ్రా ప్రసంగిస్తూ బడ్జెట్టు ప్రతిపాదనలు సాహసోపేతమైన చర్య అని ప్రశంసించారు. పనరులను సమీకరించి, ఆదాయాన్ని పునఃసంపాదించేయడానికి ఇవి తోడ్పడగలవన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

పరిపాలనా వ్యయంలో మరింత పొదుపరితనం సాధించాలని చాలామంది సభ్యులు సూచించారు.

కిరసనాయిలుపై పన్ను హెచ్చింపును శ్రీ ఎమ్. హెచ్. కామ్యూల్ (కాంగ్రెస్) ఒక్కరు మాత్రమే సమర్థించారు. కిరసనాయిలు దిగుమతికి విదేశీ మారక ద్రవ్యం అవసరం కనుక ఈ హెచ్చింపుకూడా సమర్థనీయమేనని ఆయన చెప్పారు.

శ్రీ ప్యారిలాల్ కరీల్ (సోషలిస్టు) ప్రసంగిస్తూ బ్యాంకులను, రవాణాను, నౌకా వాణిజ్యాన్ని, చక్కెర పరిశ్రమను జాతీయం చేయాలని సూచించారు.

దేశం భరించలేని రక్షణ వ్యయాన్ని తగ్గించడానికి వీలుగా మిత్ర రాజ్యాలతో ఇండియా సైనిక సంధిచేసుకోవాలని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ ఎమ్. రత్నస్వామి సూచించాడు.

చర్చ వివరాలు

శ్రీ వి. టి. కృష్ణమాచారి ప్రసంగిస్తూ వ్యవసాయోత్పత్తిని రెట్టింపుచేయాలన్నారు.

శ్రీ ఏ. బి. వాజపాయీ (జనసంఘం) మాట్లాడుతూ రక్షణ వ్యయాన్ని పెంచినందుకు హర్షం ప్రకటించారు. అయితే ఇది సరిగా వినియోగమయ్యేటట్టు చూడాలని ఆయన చెప్పారు.

శ్రీ ఎమ్. హెచ్. కామ్యూల్ (కాంగ్రెస్-ఆంధ్ర, మాట్లాడుతూ దేశరక్షణకు హెచ్చు నిధులు అవసరమని అన్నారు.

దేశం క్లిష్టపరిస్థితిని ఎదుర్కొంటున్నప్పుడు బడ్జెట్టు ప్రతిపాదనలు తీవ్రంగావున్న వనడం పొరపాటని ఆయన చెప్పారు.

డాక్టర్ గోపాల్‌సింగ్ (నామినేటెడ్) ప్రసంగిస్తూ చైనానుంచిమాత్రమేగాక పాకిస్తాన్‌నుంచికూడా దాడులు జరుగవచ్చునని, ఇండియా అప్రమత్తంగా వుండాలని హెచ్చరించారు.

శ్రీ నిందకిశోర్‌దాస్(కాంగ్రెస్-ఒరిస్సా) ఉపన్యసిస్తూ కొత్త పన్నులు పేద కార్మికులు, కర్షకులపై ఎక్కువ భారం మోపుతున్నవని అన్నారు.

కిరసనాయిలు, వ్రాసుకునే కాగితంపై విధించిన ఎక్సయిజ్ డ్యూటీ పేదవారికి మోయలేని బరువులని విమర్శించారు.

శ్రీ దేవకీ నందన్‌నారాయణ్ (కాంగ్రెస్-మహారాష్ట్ర) ప్రసంగిస్తూ ప్రభుత్వం అనుసరిస్తున్న బంగారం కంట్రోలు విధానంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శ కేవల రాజకీయ ప్రచారమేనని అన్నారు.

"పచ్చే పదేళ్లలో పంటలు రెట్టింపు చేయాలి"

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు చర్యలు తీసుకొనాలని వి.టి. కృష్ణమాచారి సూచన

న్యూఢిల్లీ, మార్చి 6—

వచ్చే పది సంవత్సరాలలో వ్యవసాయోత్పత్తిని రెట్టింపు చేయవలెనన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి కృషి చేయాలని ప్లానింగ్ కమిషన్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి నిన్న రాజ్యసభలో అర్థించారు.

జాతీయాదాయంలో నూటికి 48 వంతులు వ్యవసాయోత్పత్తుల నుంచి లభిస్తుంది కాబట్టి, 1976 నాటికి తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి ఇది అవసరమని ఆయన ఉద్ఘాటించారు.

గ్రామస్థుల సహాయంతో ఆహారోత్పత్తులను పెంచడానికి "గ్రామోత్పత్తి పథకాలను" రూపొందించి అమలు జరపవలసిన అవసరం వున్నదని ఆయన పేర్కొన్నారు. గ్రామోత్పత్తి పథకాలు పంచాయతీ రాజ్ వ్యవస్థ విజయానికి అవసరమైన పునాదులను ఏర్పాటు చేయగలవని శ్రీ కృష్ణమాచారి పేర్కొన్నారు.

ఆర్థిక మంత్రి ప్రకటించిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆయన బలపరిచారు. ఈ ప్రతిపాదనలలో చాలావరకు అనివార్యమైనవని, అవి ఆమోదించతగినవని ఆయన చెప్పారు.

పన్నుల భారాన్ని అందరిపై సమానంగా పంపిణీ చేయడానికి ఆర్థికమంత్రి అన్ని విధాలా కృషిచేశారని శ్రీ కృష్ణమాచారి ఉద్ఘాటించారు.

లోకసభలో రామ్‌సుభగ్‌సింగ్ ప్రకటన

తృతీయ ప్రణాళికా లక్ష్యాలను చేరుకొనే విధంగా వ్యవసాయోత్పత్తి పథకాలను అమలు జరపడానికి ప్రభుత్వం అన్నిరకాల చర్యలను తీసుకొంటున్నదని వ్యవసాయ మంత్రి డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ నిన్న లోక సభలో చెప్పారు.

వ్యవసాయదారులకు వెంటనే అదనంగా 50 వేల టన్నుల ఎరువులు సరఫరాచేసే విషయమై తమ మంత్రివర్గం ప్లానింగ్ కమిషన్, ఆర్థిక మంత్రిత్వశాఖలతో చర్చలు జరిపిందని ఆయన వెల్లడించారు.

రాజెన్‌బాబు అస్థికలు

వారణాశిలో ప్రజల కడసారి దర్శనం

వారణాశి, మార్చి 6—స్వర్గీయ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అస్థికలు గంగా నాలుగు పాత్రలను పవిత్ర నదీ జలాలలో నిమజ్జనం చేయడానికి పాట్నానుంచి హరిద్వారి గొనిపోతూ నిన్న ఇక్కడకు తీసుకువచ్చారు. వాటిని గంగా, జమున, త్రివేణీ సంగమం, సర్దూ మొదలైన పవిత్ర నదులలో నిమజ్జనం చేస్తారు. మొగల్‌సరాయ్ స్టేషన్‌నుంచి వాటిని పుష్పాలతో అలంకరించిన ట్రక్‌లో సర్క్యూట్ హౌస్‌కు గొనిపోయి రెండు గంటలు నేపు అక్కడ వుంచారు. ప్రజలు తండోపతండాలుగా వచ్చి ఆ మహానాయకుని అవశేషాలకు కడసారి దర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ అస్థికలను రేపు హరిద్వార్ వద్ద గంగానదిలో నిమజ్జనం చేస్తారు.

ప్రసిద్ధ హెచ్‌వెయిట్ ఛాంపియన్ శ్రీ సోనీలిస్టన్ మోకాలును అయిదుగురు వైద్యులు పరీక్షించి, ఆదున పోటీలో పాల్గొనడానికి తగిన విధంగా ఉన్నారని, వీరి అభిప్రాయం వెలబుచ్చినట్టు బ్లిట్జ్ వార్త.

ఇండియాలో మత్స్య పరిశ్రమాభివృద్ధి

అమెరికన్ నిపుణుల పరిశీలన

ఎర్నాకులం, మార్చి 6 — అరేబియా సముద్రంలోను, బంగాళాఖాతంలోను విస్తారంగా మత్స్య సంపదవున్నదని, దానిని వినియోగించుకోవడంలేదని అమెరికన్ మత్స్యశాఖ నిపుణులు శ్రీ గిల్‌బర్ట్ శ్రీ ఛాప్‌మన్ నిన్న ఇక్కడ చెప్పారు. వీరు కేంద్ర ప్రభుత్వ ఆహ్వానంపై ఇండియాలో పర్యటిస్తున్నారు.

ఇండియానుంచి చేపలను ఎగుమతి చేసేందుకు, సముద్రతీరంలోను, సముద్రగర్భంలో చేపల పరిశ్రమను విస్తరించే అవకాశాలను సర్వేచేయవలసిందిగా వీరిని కేంద్ర ప్రభుత్వం కోరింది.

వీరు అప్పుడే గుజరాత్, మహారాష్ట్ర, గోవా, మంగుళూరులలో పర్యటించారు. మద్రాస్, ఆంధ్రప్రదేశ్ తీరాలలో పర్యటించి ఢిల్లీకి తిరిగి వస్తారు.

తాము పర్యటించిన ప్రాంతాలలో మత్స్య పరిశ్రమను నెలకొల్పే అవకాశాలు మాత్రమే గాక రేవు పట్టణాల సౌకర్యం సాధ్యపడే విషయంకూడా చూస్తున్నామని శ్రీ ఛాప్ మన్ చెప్పారు.

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6—దేశంలో మత్స్య పరిశ్రమ పనరులను గురించి ఒక ప్రముఖ అమెరికన్ సంస్థ ప్రతినిధులు ప్రస్తుతం సర్వే జరుపుతున్నారని ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నిన్న లోక సభలో ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

లోతు సముద్రంలో చేపలు పట్టడం, వాటి ఎగుమతులకు సంబంధించిన విషయాలను పరిశీలించడానికి ప్రభుత్వ రంగంలో ఒక సంస్థను నెలకొల్పే నిమిత్తం ఇండియాతో సహకరించడానికి అమెరికన్ సంస్థ తన సంసిద్ధతను తెలియజేసిందని కూడా ఆయన అన్నారు. అయితే దానికి సంబంధించిన షరతులను చర్చించవలసి వున్నదని ఆయన అన్నారు.

అభ్యంతరకరమైన వ్యాసాల ప్రచురణ

కలకత్తా పత్రికలవారు విచారాన్ని వ్యక్తం చేసినట్టు ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6—అభ్యంతరకరంగా వున్న వ్యాసాలను ప్రచురించినందుకు కలకత్తాలోని కొన్ని వార్తా పత్రికల సంపాదకులు తమ విచారాన్ని వ్యక్తం చేసినట్టు ప్రధాని నెహ్రూ నిన్న రాజ్యసభలో చెప్పారు.

కలకత్తా దినపత్రిక ప్రచురించిన అభ్యంతరకరమైన వ్యాసం విషయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఏమే చర్యలను తీసికొన్నదని శ్రీ భూపేష్‌గుప్తా అడిగిన ప్రశ్నకు ప్రధాని సమాధానమిస్తూ, తాను వ్రాసిన లేఖపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ఆయా పత్రికల సంపాదకులకు వ్యాసాలు అభ్యంతరకరంగా వున్నాయని తెలియజేశారని, దానిపై వారు తమ విచారాన్ని ప్రకటించారని అన్నారు.

కార్మిక సంక్షేమ చట్టం సవరణ బిల్లు

న్యూఢిల్లీ, మార్చి 6—1961 కాకిరాయి గనుల కార్మిక సంక్షేమ సెస్సు చట్టాన్ని సవరించడానికి ఉద్దేశించిన బిల్లును కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. కె. మాలవీయ నిన్న రాజ్యసభలో ప్రతిపాదించారు.

1961 డిసెంబర్‌లో రాష్ట్రపతి ఆమోద ముద్ర పొందిన ఈ చట్టం ఇప్పటివరకు అమలులోకి రాలేదు. ఆ చట్టాన్ని వివిధ రాష్ట్రాలలో అమలుజరిపే నిమిత్తం తేదీని నిర్ణయించడానికి ఈ సవరణ బిల్లు ప్రభుత్వానికి అధికార మిస్తుంది.

కేంద్ర ప్రభుత్వం ప్రచురిస్తున్న పత్రికలు

కొన్నింటికి నష్టం వస్తున్నదని రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 6 — కేంద్ర ప్రభుత్వం ప్రచురిస్తున్న కొన్ని పత్రికలు నష్టం మీద నడుస్తున్నవని సమాచార శాఖ ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ మొన్న రాజ్యసభలో చెప్పారు.

ఆ పత్రికల ప్రతులను, సంఖ్యను, వాటి నైజాను తగ్గించడం జరిగిందని ఆయన అన్నారు.

1962 లో సమాచారశాఖ 35 పత్రికలను ప్రచురించిందని, వాటిలో "పెలి-క్లబ్ పత్రిక"ను పొదుపు దృష్ట్యా ఫిబ్రవరి 16 వ తేదీనుంచి నిలిపివేయడం జరిగిందని శ్రీ శ్యామ్‌నాథ్ చెప్పారు.

కొన్ని పత్రికలు సమాచారశాఖ తరఫున, మరికొన్ని ఇతర మంత్రిత్వ శాఖల తరఫున ప్రచురించబడుతున్నవని ఆయన పేర్కొన్నారు.

చైనా దురాక్రమణ చేయడానికి ముందు సరిహద్దు సమస్యపై మన వైఖరిని వివరిస్తూ ఇండియా ఏవైనా కరపత్రాలను ప్రచురించిందా అని శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించగా దానిపై కరపత్రం ప్రచురించ వలసినబాధ్యత విదేశాంగ వ్యవహారాల శాఖదని శ్రీ నెహ్రూ సమాధానమిచ్చారు.

బడుగు దేశాల ఎగుమతి వాణిజ్యం

పెంపుదలకు సరళ వైఖరి చూపాలని సంపన్న దేశాలకు శ్రీమతి మీనన్ విజ్ఞప్తి

మనిలా, మార్చి 6—

ఆసియా దేశాలతో వాణిజ్యంపట్ల సరళ వైఖరి ప్రదర్శించి, ఇక్కడ ఉత్పత్తి అయిన వస్తువులకు అధిక ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా పారిశ్రామిక దేశాలకు భారత విదేశాంగ శాఖ స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ ఆసియా, దూరప్రాచ్యదేశాల ఆర్థిక వ్యవహారాల పరిశీలన సంఘం 19 వ మహాసభ ప్రారంభ సమావేశంలో నిన్న ఆమె ప్రసంగిస్తూ, వెనుకబడివున్న దేశాల ఉత్పత్తుల కొనుగోలు విషయంలో అభివృద్ధి చెందిన దేశాలు తమ వ్యతిరేకత ప్రదర్శిస్తున్నారని అన్నారు.

అంతగా అభివృద్ధి చెందని దేశాల ఎగుమతి వాణిజ్యం పెంపొందవలసిన అవశ్యకత కలదని శ్రీమతి లక్ష్మీమీనన్ పేర్కొంటూ అభివృద్ధి పథకంలోవున్న దేశాలు ఎక్కువగా ఎగుమతి చేయగల ఉత్పత్తులు, కొన్ని రకాల వస్తువులపట్ల ప్రత్యేకత చూపాలని కోరారు.

ప్రాథమిక దశలో అభివృద్ధి పథంలో వున్న దేశాలనుంచి ఎగుమతి అయ్యే వస్తువులకు, పారిశ్రామిక పురోభివృద్ధి చెందిన దేశాలు ప్రత్యేకత చూపవలసిన సమయం ఆసన్నమైనదని తాను భావిస్తున్నానని ఆమె తన ప్రసంగంలో చెప్పారు.

ప్రత్యేకత అంటే సామ్రాజ్యవాద గవిడుతుందని ఆమె అన్నారు.

ఇక్కడ ఉత్పత్తి అయిన వస్తువులకు అధిక ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా పారిశ్రామిక దేశాలకు భారత విదేశాంగ శాఖ స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ విజ్ఞప్తి చేశారు.

రాజ్యం తన వలసదేశాల ఉత్పత్తులపట్ల చూపించే ప్రత్యేకతవంటిది కాదని, అటువంటి పక్షపాతం విధానాన్ని తాను అంగీకరించడంలేదని ఆమె పలికారు.

వివక్ష పరిస్థితులేవీ లేని సమయంలో కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు వాణిజ్యంపై నిర్బంధాలు కొనసాగించడం, ఎక్కువ దిగుమతి సుంకాన్ని వసూలు చేయడంలో న్యాయం లేదని తమ ప్రతినిధి వర్గం భావిస్తున్నట్టు ఆమె తెలియజేశారు

విదేశీ సహాయాన్ని గురించి శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రస్తావిస్తూ, విదేశీ సహాయం పొందే కొన్ని దేశాలు, ఆ సహాయాన్ని ఒకే ప్రాజెక్టుకు వినియోగించడం లేక ఒకే దేశం నుంచి వస్తువులు కొనుగోలు చేయడం వంటి నిర్బంధాలకు గురిఅవుతున్నవని చెప్పారు.

ఈ సహాయం అందజేయడంలో ఇటువంటి నిర్బంధాలు విధించడానికి కొన్ని ప్రత్యేక పరిస్థితులు లేకపోలేదు. కాని ఇటువంటి సహాయంపై ఎంత తక్కువగా నిర్బంధాలు విధిస్తే అంత ఎక్కువ ఉపయోగపడుతుందని ఆమె అన్నారు.

టెండరు నోటీసు

సాలూరు మునిసిపాలిటీ

ఈ దిగువ నుదహరించిన పనులు చేయడానికి ఈ క్రింద సంతకము చేసినవారిచే దిగువ పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ సొమ్ము చెల్లించినవారి నుంచి 16-3-63 వ తేదీ సాయంత్రం 4 గంటలవరకు సీలు వేసిన టెండర్లు స్వీకరింపబడును.

నెం.	పని పేరు	అంచనా మొత్తం	ఎర్నెస్ట్ సొమ్ము ధరావతు
		రు.	రు.
1.	టి. బి. రోడ్డులోని మార్కెట్‌లో గేటునుంచి ప్రాకారం గోడ వరకు ఎనిమిది దుకాణాలుగల బ్లాకు నిర్మాణం	22,500	1,125
2.	బస్సు స్టాండు ప్రాంతంలో మూడు గదులతో ఒక బ్లాకు నిర్మాణం	8,650	435

టెండరు షరతులు మొదలైన వివరాలు మునిసిపల్ కమిషనర్‌కు దరఖాస్తు చేసి పొందవచ్చును. ఎస్టిమేట్ల ప్రతులను, ప్రతి ఒక్కంటికి రు 5/- వంతున చెల్లించి సాలూరు మునిసిపల్ ట్రజరీలో పొందవచ్చును.

టెండర్‌లను అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు టెండరుదారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరుస్తారు.

సాలూరు, 2-3-63. యస్. వి. అప్పారావు, కమిషనర్.

టెలిగ్రామ్: సర్వారాయ. టెలిఫోన్: 200

సర్వారాయ టెక్స్‌టైల్స్ లిమిటెడ్

కాకినాడ

రిజిష్టర్డు ఆఫీసు: కాకినాడ.

మేలిరకం దూదితో ఆధునికమైన విదేశీ యంత్రములతో ఆంధ్రప్రదేశ్‌లోని చేనెత మగ్గములకు అందించుచు ప్రశస్తమైన నూలు అని చేనేత పారిశ్రామికుల మన్నన లందుకుంటున్న సంస్థ.

లైసెన్సుపొందిన కదుళ్ళు: 23,760

తయారు చేయుచున్న నూలు నెంబర్లు

26, 40, 44, 50, 60

డైరెక్టర్ల బోర్డు:

శ్రీ బిక్కిన వెంకటరత్నము (చైర్మన్)
శ్రీ ఎస్. బి పి. వి. చలపతిరావు
శ్రీ జి. ఆర్. గోవిందరాజులునాయుడు
శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు
శ్రీ వట్టికూటి పట్టాభిరామన్న
శ్రీ చందలాడ వీరభద్రరావు
శ్రీ దాట్ల సూర్యనారాయణరాజు
శ్రీ మద్ది సుదర్శనం, (I. F. C. Nominee)

మేనేజింగ్ ఏజంట్లు:

ది సర్వారాయ ఏజన్సీస్ (ప్రై) లిమిటెడ్

గాంధినగరం — కాకినాడ

ప్రకటన

పొన్నూరు పంచాయతీ కార్యాలయం

గుంటూరు జిల్లా పొన్నూరు పంచాయతీ ఏరియాలో యీ దిగువ నుదహరించిన ఎస్టిమేటు దాఖలా పనులు చేయుటకుగాను పొన్నూరు పంచాయతీ కార్యాలయం వద్ద సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తేది 11-3-63 సాయంత్రం 4 గంటల సరకు సీల్డు టెండర్లు స్వీకరింపబడును. అదే రోజు 4-30 గంటలకు టెండరుదారులుగాని, వారి ఏజంట్ల సమక్షంలోగాని టెండర్లు తెరవబడును. ప్రతి టెండరుదారున్నూ యీ దిగువ సూచించిన మేరకు ధరావతు ముందుగా చెల్లించి టెండరు దాఖలు చేయవలయును. మరియు అదే రోజు ఉదయం 8 గంటలనుండి ఈ దిగువ నుదహరించిన హక్కులను గూడ సదరు పొన్నూరు పంచాయతీ కార్యాలయం వద్ద సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే బహిరంగముగా వేలము జరుపబడును. టెండరు షరతులు మరియు వేలము వివరములు, షరతులు పంచాయతీ ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	చెల్లింపవలసిన ధరావతు
		రూ.	రూ.
1.	పాత పొన్నూరు చెడ్డ మరమ్మతు	6,200/-	310/-
2.	రామాలయంనుండి బ్రాహ్మణ వీధి వరకు గల బజారు మరమ్మతు	2,100/-	105/-
3.	టి. బి. రోడ్డు నుండి శ్రీరంగపురం దానాలు వరకు గల రోడ్డు మరమ్మతు	1,370/-	69/-
4.	టి. బి. రోడ్డు నుండి స్మశానము వరకు గల మొదటి అడ్డ రోడ్డు మరమ్మతు	550/-	28/-
5.	టి. బి. రోడ్డు నుండి స్మశానం వరకు గల రెండవ అడ్డ రోడ్డు మరమ్మతు	560/-	28/-
6.	బుర్రయ్య సత్రం నుండి ఇటికంపాడు కల్వర్టువరకు గల రోడ్డు మెటలింగు	4,600/-	270/-

నెం.	వేలము వివరములు	హక్కు కాల పరిమితి
1.	పంచాయతీ కూరగాయల మార్కెటులో రోజువారి రుసుము వసూలు చేసుకొను హక్కు	1963-64 సం॥
2.	పంచాయతీ యాజమాన్యముక్రింద గల శంకర మఠము తాలూకు ఉప్పరపాలెం శివాడి పీఠారామపురంలో డి. నెం. 435/1 డ. 2 యకరముల మాగాణి భూమి కౌలుకు చేసుకొనే హక్కు	1963-64 సం॥ నుండి 1965-66 సం॥ వరకు
3.	పంచాయతీ ఏరియాలోని పశు వధ శాలల రోజువారి రుసుములు వసూలు చేసుకొనే హక్కు	1963-64 సం॥

పొన్నూరు, 1-3-63. టి. రామ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Maria Venkateswara Rao.